

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ప్రతి ఇంటినుండి ఒక్కరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం.



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 179 | ఆదివారం 05- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం



ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి

అయితే సమర్థంగా సవాళ్లను అధిగమించగలిగాం

రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ

## రాష్ట్రానికి ఆదర్శంగా నలగంపల్లి

# నెట్‌జీరో విధానం

కుప్పం అంతటా అమలుకు సీఎం ఆదేశం

నెట్‌జీరో విధానాన్ని అమలు చేస్తోన్న ఇళ్లను సీఎం పరిశీలన



నెట్‌జీరో విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న నలగంపల్లి గ్రామాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కుప్పం పర్యటన రెండో రోజు శనివారం నలగంపల్లిలోని నెట్ జీరో విధానాన్ని అమలు చేస్తోన్న ఇళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి....సోలార్ రూఫ్‌టాప్ సోలార్, ఇండక్షన్ కుక్‌టాప్‌లు, వర్షపు నీటి సంరక్షణ, కిచెన్ కంపోస్టింగ్, టెర్రస్ గార్డెనింగ్ వంటి విధానాలను పరిశీలించారు. నలగంపల్లి నమూనాను కేస్ స్టడీగా తీసుకుని కుప్పం వ్యాప్తంగా నెట్‌జీరో విధానాన్ని విస్తరించాలని అధికారులను ఆదేశించారు.సర్క్యులర్ ఎకానమిని గ్రామస్థాయిలో అమలు గ్రామంలోని ఓ ఇంటిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సోలార్ ప్యానెళ్ల సంఖ్య, విద్యుత్ ఉత్పత్తి, ఇంటి అవసరాలకు సరిపోతుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. సోలార్ విద్యుత్‌తో ఇండక్షన్ స్టవ్‌లను

## మంత్రి నారా లోకేశ్ కు

# దక్షిణ కొరియా అధికారిక ఆహ్వానం...



జూలై 5 నుంచి 11 వరకు కొరియాలో పర్యటన

ద్వైపాక్షిక సంబంధాలు, పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన ఎజెండా

ఎల్జీ, హ్యోసంగ్ వంటి దిగ్గజ సంస్థలతో కీలక సమావేశాలు

సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం కొరియాలో ప్రత్యేక రోడ్ షో

## ఇరాన్ సుప్రీం ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం



భారత బృందంలో బీహార్ గవర్నర్, కేంద్రమంత్రి

అమెరికా దాడుల్లో మృతిచెందిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 28న

# కవిత పార్టీకి భారీ షాక్...

టీఆర్ఎస్ పేరు మార్చుకోవాల్సిందే అంటూ ఈసీ ఆదేశం



తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుతో కవిత పార్టీ ఏర్పాటు

టీఆర్ఎస్ పేరుతో ఓటర్లలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్న ఈసీ

15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని ఆదేశం

# జోసెఫ్, ప్రకాశ్ రాజ్‌ల మధ్య అక్రమ సంబంధం

వీరిద్దరూ సంఘ విద్రోహ శక్తులనడంలో సందేహం లేదు

తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లో ప్రకాశ్ రాజ్ ఆస్కింగ్

అక్కడి డబ్బుల కోసం ఇద్దరూ రాష్ట్రంలో ఘర్షణలకు యత్నం

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లక్ష్యంగా ప్రకాశ్ రాజ్ చర్యలు

ఘాటు విమర్శలు చేసిన మంత్రి కందుల దుర్గేశ్



## సంజీవనిలో డేటా ఇంటిగ్రేషన్ కీలకం



కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో సీటీ స్కాన్, డయాలసిస్ సేవల్ని ప్రారంభించిన సీఎం

డ్రగ్స్, గంజాయిపై మరింత కఠినంగా ఉండాలని పోలీసులకు ఆదేశం

పంచతత్వ కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ పరిశీలించిన సీఎం చంద్రబాబు



## మన్యంవీరుడు అల్లూరికి ఘన నివాళి



ఎక్స్ వేదికగా నివాళి అర్పించిన బాబు, లోకేశ్

అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి అనిత నివాళి

# ఆస్ట్రేలియా వస్తే చంపేస్తాం... ప్రధాని మోదీకి బెదిరింపులు



ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ప్రధాని మోదీకి ఆన్‌లైన్‌లో హత్య బెదిరింపు

మెల్‌బోర్న్ ఈవెంట్‌కు సంబంధించిన ఫేస్‌బుక్ పోస్ట్ కింద హెచ్చరికతో కూడిన కామెంట్

రంగంలోకి దిగిన ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు..

ఐపీ అడ్రస్ ఆధారంగా దర్యాప్తు

ప్రధాని పర్యటన షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేసిన అధికారులు

భద్రతను కట్టుదిట్టం చేసి, విచారణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న పోలీసులు

# రాజకీయాల్లో 20 ఏళ్లు..

రాజకీయాల్లో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి

మిడ్జిల్ రేవంత్ రెడ్డి నుంచి రేవంతన్నగా తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న సీఎం

తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా పనిచేస్తానని హామీ

తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



## 23 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం!



యూఏపీఏ కింద ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం

వీరిలో 17 మంది పాక్ పౌరులు, ఆరుగురు భారతీయులు

జాబితాలో జైష్, లష్కరే తోయిబా కీలక నేతలు

ఉగ్రదాడులు, చొరబాట్లు, నిధుల సమీకరణ, నియామకాల ఆరోపణలు

సుంజ్వాన్, నార్తోటా దాడులతో సంబంధాలున్నట్లు వెల్లడి

## మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ

పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవికి చంద్రిమా రాజీనామా

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు. మరి కొందరు రెబల్స్‌గా మారి పార్టీని సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో మమతకు ఊహించని షాక్ తగిలింది. సీనియర్ నేత చంద్రిమా భట్టాచార్య టీఎంసీ పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్ పదవికి శనివారం రాజీనామా చేశారు. అంతేకాదు.. పార్టీలో తనకు కేటాయించిన అన్ని పదవులకు కూడా ఆమె రాజీనామా చేశారు. మొన్నటి పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ కీలక నిర్ణయం

## 23 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం!

పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 23 మందిని చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద ఉగ్రవాదులుగా కేంద్రం ప్రకటించింది. వీరిలో జైష్-ఎ-మహ్మద్ (జేఈఎం), లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)తో పాటు వాటి అనుబంధ సంస్థలకు చెందిన కీలక నేతలు ఉన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఉగ్రదాదులు, ఉగ్రవాదుల నియామకం, నిధుల సమీకరణ, ఆయుధాల అక్రమ రవాణా, సరిహద్దు చొరబాట్లు, ఉగ్ర సంస్థలకు సహకారం వంటి కార్యకలాపాల్లో వీరు పాల్గొంటున్నట్లు పేర్కొంది.ఈ 23 మందిలో 17 మంది పాకిస్థాన్ పౌరులు, ఆరుగురు భారతీయులు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) నుంచి ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని కేంద్రం తెలిపింది.ఈ జాబితాలో జైష్‌కు చెందిన మసూద్ ఇల్యాస్ కశ్మీరీ, మొహమ్మద్ ముసద్దిక్, ముఫ్తీ మహ్మద్ అస్గర్ ఖాన్, అబ్దుల్లా జెహాదీ వంటి కీలక నేతలు ఉన్నారు. వీరు ఉగ్రవాదుల శిక్షణ, నియామకం, భారత్‌లోకి చొరబాట్లు, దాడుల ప్రణాళికలో కీలక పాత్ర పోషించినట్లు కేంద్రం ఆరోపించింది. 2022 సుంజ్వాన్ దాడి, 2016 నాగ్రోటా ఆర్మీ క్యాంప్‌పై దాడులతోనూ వీరికి సంబంధాలు ఉన్నట్లు పేర్కొంది.లష్కరే తోయిబాకు చెందిన ఫిర్దౌస్ అహ్మద్ భట్, హరూన్ రషీద్ గనాయ్ తో పాటు మరికొందరినీ ఉగ్రవాదుల జాబితాలో చేర్చారు. వీరు ఆయుధాల సరఫరా, యువతను ఉగ్రవాదంలోకి ఆకర్షించడం, దాడులకు అవసరమైన లాజిస్టిక్ సహాయం అందించినట్లు ప్రభుత్వం తెలిపింది. 2019లో యూఏపీఏ సవరణల తర్వాత ఉగ్ర సంస్థలతో పాటు వ్యక్తులను కూడా నేరుగా ఉగ్రవాదులుగా ప్రకటించే అధికారం కేంద్రానికి లభించింది. అదే అధికారాన్ని వినియోగిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## మంత్రి నారా లోకేశ్ కు దక్షిణ కొరియా అధికారిక ఆహ్వానం...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో తమ దేశంలో పర్యటించాలని రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణ కొరియా) ప్రభుత్వం ఆయన్ను అధికారికంగా ఆహ్వానించింది. ఈ మేరకు ఆయన జూలై 5 నుంచి 11వ తేదీ వరకు కొరియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్.. కొరియాలోని పలు మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక సమావేశాల్లో పాల్గొంటారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని చెన్నైలోని దక్షిణ కొరియా కాన్సులేట్ జనరల్ చాంగ్ న్యూన్ కిమ్, మంత్రి లోకేశ్ కు పంపిన ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు. భారత్-కొరియా మధ్య సంబంధాలను మరింత పటిష్ఠం చేయడంలో ఈ పర్యటన ఒక కీలక ముందడుగు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**లోకేశ్ పర్యటన షెడ్యూల్** జులై 5న సియోల్‌లో ఇండియా డయాస్పోరా ఏర్పాటు చేసే ఆత్మీయ సమావేశానికి హాజరై అక్కడి భారతీయులు, ముఖ్యంగా తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. జులై 6వ తేదీన దక్షిణ కొరియాకు చెందిన టెక్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని, పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. అనంతరం, హ్యోసంగ్ భారీ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు టకేషి యొకోటా, సియోల్ సెమీకండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ టేహ్యూంగ్ లీతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమవుతారు. జులై 7న ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్జీ టవర్స్‌లో కీలక సమావేశం జరగనుంది. ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్ జు కోహ్ ఏర్పాటు చేసిన విందు సమావేశంలో లోకేశ్ పాల్గొంటారు. ఈ భేటీకి ఎల్జీ అనుబంధ సంస్థల ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందాలు కూడా హాజరుకానున్నాయి.

జులై 8వ తేదీన కొరియన్ మెరైన్ అక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ ఉంటుంది.

జులై 9న కొరియన్ పొలిటికల్ అఫైర్స్, ఇంటర్నేషనల్ ట్రేడ్ & ఇన్వెస్ట్‌మెంట్స్ విభాగాల డిప్యూటీ మంత్రులతో వేర్వేరుగా భేటీ అవుతారు. జులై 10వ తేదీన వివిధ సంస్థల ప్రతినిధులతో పెట్టుబడుల గురించి చర్చించడంతో పాటు, కొరియా ఆటో ఇండస్ట్రీ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. అదే రోజు రాత్రి, విశాఖలో జరగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026ను విజయవంతం చేయాలని కోరుతూ కొరియా కంపెనీల ప్రతినిధులతో నిర్వహించే ప్రత్యేక రోడ్ షోలో పాల్గొంటారు. 11వ తేదీన దక్షిణ కొరియా నుంచి తిరిగి రానున్నారు. ఈ పర్యటన ద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

## కవిత పార్టీకి భారీ షాక్...

కల్వకుంట్ల కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (౧=ా) పేరుపై కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పేరును మార్చుకోవాల్సిందేనని స్పష్టం చేస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ కవితకు అధికారిక లేఖ రాశారు. కవిత తన కొత్త పార్టీని 'తెలంగాణ రక్షణ సేన' (౧=ా) పేరిట రిజిస్ట్రేషన్ కోసం ఈసీకి దరఖాస్తు చేసుకుంది. అయితే, గతంలో కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర సమితి (౧=ా) సంక్షిప్త నామం కారణంగా ఈ పేరు ఓటర్లలో గందరగోళం సృష్టించే అవకాశం ఉందని ఈసీ అభిప్రాయపడింది. దీంతో పార్టీ పేరు మార్చాలని ఆదేశించింది. రాబోయే 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని కవితకు ప్రధాన ఎన్నికల కమిషనర్ సూచించారు. లేకపోతే పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మూసివేస్తామని హెచ్చరించారు. ఈ పేరుపై బీఆర్ఎస్‌తో పాటు వివిధ వర్గాల నుంచి ఈసీకి భారీగా అభ్యంతరాలు, ఫిర్యాదులు వచ్చాయి. మహారాష్ట్రలోని మరో సంస్థ కూడా ఇదే పేరుకు దరఖాస్తు చేసుకోవడం వివాదాన్ని మరింత సంక్లిష్టం చేసింది. గతంలో కేసీఆర్ పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సమితి' (౧=ా)గా ప్రారంభమై ఆ తర్వాత 'భారత్ రాష్ట్ర సమితి' (దీ=ా)గా మారింది. ఇప్పుడు కవిత మళ్లీ అదే ౧=ా సంక్షిప్త నామంతో కొత్త పార్టీని ఏర్పాటు చేయడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈసీ లేఖపై కవిత ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

## జోసెఫ్, ప్రకాశ్ రాజ్‌ల మధ్య అక్రమ సంబంధం

సినీనటుడు ప్రకాశ్‌రాజ్, కాకినాడకు చెందిన యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ (రావణ్) వ్యాఖ్యలపై మంత్రి కందుల దుర్గేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జస్ట్ ఆస్కింగ్ అంటున్న ప్రకాశ్ రాజ్, జోసెఫ్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జోసెఫ్ సూచనలతో ప్రకాశ్‌రాజ్ స్పందిస్తారని విమర్శించారు. ఇద్దరి మధ్య అనుబంధం ఉందనేందుకు మా దగ్గర ఆధారాలున్నాయి. జోసెఫ్ ప్రశ్నించగానే.. జస్ట్ ఆస్కింగ్ అంటూ ప్రకాశ్‌రాజ్ వస్తారు. పవన్ కల్యాణ్ లక్ష్యంగా ఇద్దరూ కలిసి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెరముందు వీళ్లుంటే.. తెర వెనుక ఎవరున్నారో తేలాలి. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే ఈ కుట్ర సాగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కుట్రలు చేస్తున్నారు. ఇలాంటి సంఘవిద్రోహ శక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. వైకాపా పాలనలో జస్ట్ ఆస్కింగ్ అని ఎందుకు అడగలేకపోయారో చెప్పాలన్నారు. పవన్ కల్యాణ్‌ను ఒక కుల చట్రంలో బంధించేందుకు కుట్రలు చేస్తున్నారు. ప్రశ్నించడం అంటే.. బూతులు తిట్టడం.. వ్యక్తిగత విమర్శలు చేయడమా? ప్యాలెస్ నుంచి వచ్చే డబ్బు కోసమే ప్రకాశ్‌రాజ్ మాట్లాడుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జరిగే ఈ కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని కందుల పిలుపునిచ్చారు. నటుడు ప్రకాష్‌రాజ్ చేసిన ట్వీట్‌పై మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించేలా కొందరు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రకాష్‌రాజ్‌తో పాటు జోసెఫ్ రావణ్‌పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రకాష్‌రాజ్, జోసెఫ్ రావణ్ సంఘవిద్రోహ శక్తులుగా మారారని విమర్శించారు. ప్రకాష్‌రాజ్‌కు జోసెఫ్ రావణ్‌తో ఏమైనా సంబంధం ఉందా అనే అనుమానాలు వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై ప్రకాష్‌రాజ్ ఎందుకు స్పందించలేదని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ పాలనలో జరిగిన అకృత్యాలు, హిందూ ఆలయాలపై దాడుల సమయంలో ఆయన ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. అంతేకాకుండా, తాడేపల్లి ప్యాలెస్ నుంచి మీకు ప్రతి నెలా ఎంత డబ్బు అందుతోందని ప్రకాష్‌రాజ్‌ను ఉద్దేశించి మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించి విధ్వంసకర వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు.సోషల్ మీడియాలో 'జస్ట్ ఆస్కింగ్' అంటూ గొంతు చించుకునే ప్రకాష్ రాజ్‌కు, బూతులు తిట్టే జోసెఫ్ రావణ్‌కు మధ్య అపవిత్ర, అక్రమ సంబంధం ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధానికి, చీకటి ఒప్పందాలకు సంబంధించిన పక్కా ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. జోసెఫ్ రావణ్ ప్రమేయం, సూచనలతోనే ప్రకాష్ రాజ్ సోషల్ మీడియాలో స్పందిస్తుంటాడని.. రావణ్ ప్రశ్నించమంటూ లైన్‌లోకి రాగానే, ప్రకాష్ రాజ్ 'జస్ట్ ఆస్కింగ్' అంటూ తెరపైకి వస్తాడని మండిపడ్డారు. 'నా లింక్ లు ఓపెన్ చేస్తే.. మీకు అసలు మ్యాటర్ అర్థమవుతుంది' అంటూ ప్రకాష్ రాజ్, రావణ్ మాట్లాడుకున్న ఆడియో కాల్ కూడా ఇప్పుడు బయటకు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వీరిద్దరూ కలిసి పెద్ద ఎత్తున కుట్రలు పన్నుతున్నారని కందుల దుర్గేష్ ఆరోపించారు.

## సంజీవనిలో డేటా ఇంటిగ్రేషన్ కీలకం

సంజీవని కార్యక్రమంలో డేటా అనుసంధానమే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్ నుంచి ఆస్పత్రి పరిశుభ్రత వరకు ప్రతీ అంశంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కుప్పం నియోజకవర్గ పర్యటన రెండో రోజు కుప్పం ప్రాంతీయ ఆస్పత్రిలో సీటీ స్కాన్, డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించి సేవలను పరిశీలించారు. సంజీవని ప్రాజెక్టు అమలు, వైద్యారోగ్య రంగంలోని ఆవిష్కరణలు, డ్రగ్స్ నివారణ చర్యలపై అధికారులతో మాట్లాడారు. డిజిటలైజేషన్ తో పాటు డేటా ఇంటిగ్రేషన్ అవసరంకుప్పం ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్, డయాలసిస్ సెంటర్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సీటీ స్కాన్ ద్వారా రోజుకు ఎంత మందికి సేవలు అందించగలరని సీఎం ప్రశ్నించారు. రోజుకు 30?40 మందికి పరీక్షలు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆస్పత్రిని పరిశీలన సందర్భంగా ఆవరణలో కొంత మేర చెత్త కనిపించడంపై ప్రశ్నించిన ముఖ్యమంత్రి, వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంజీవని కార్యక్రమంలో డేటా అనుసంధానమే ముఖ్యమని పేర్కొన్నారు. హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడంతోపాటు ప్రతి అంశంలోనూ డేటా ఇంటిగ్రేషన్ చేయాలని సూచించారు. డయాలసిస్ వార్డును సందర్శించిన సందర్భంగా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కుప్పం ఏరియా ఆస్పత్రికి డయాలసిస్ నిమిత్తం వస్తున్నారని అధికారులు వివరించారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజలు సంతృప్తి చెందాలని, కుప్పంలో ప్రజలకు ఏ మేరకు మేలు కలిగిందో వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.గంజాయి నియంత్రణపై కఠిన చర్యలుపంచతత్వ కాన్సెప్టుతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించిన సీఎం చంద్రబాబు అక్కడ మొక్క నాటారు. వైద్యారోగ్య రంగంలో వివిధ ఆవిష్కరణలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో వైద్యులకు తక్షణ సమాచారం అందించేలా ఓ పరికరం రూపొందించిన విద్యార్థిని సీఎం అభినందించారు. గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డవారికి మెడిటేషన్ ద్వారా ఆరోగ్యం మెరుగయ్యేందుకు సహకారం అందిస్తున్నట్టు బ్రహ్మకుమారీలు వివరించారు. డ్రగ్స్, గంజాయి వంటి వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కుప్పం నగరంలో ఏర్పాటు చేసిన స్వర్ణ కుప్పం?స్వచ్ఛ కుప్పం స్వాగత ఆర్చ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖమంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఆదర్శంగా నలగంపల్లి నెట్‌జీరో విధానం

ఉపయోగిస్తూ నెలకు సుమారు రూ.400 వరకు ఆదా చేస్తున్నామని లబ్ధిదారులు వివరించారు. వర్షపు నీటి సంరక్షణ, కిచెన్ కంపోస్ట్ ద్వారా వ్యర్థాల నిర్వహణ, కిచెన్ గార్డెన్, టెర్రస్ గార్డెన్ నిర్వహణను కూడా సీఎం పరిశీలించారు. నెట్‌జీరో విధానంలో భాగంగా ఈవీ వాహనాల వినియోగాన్ని కూడా చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. సర్క్యులర్ ఎకానమీని గ్రామస్థాయిలో అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నలగంపల్లి అనుసరిస్తున్న విధానం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఇండక్షన్‌తో భద్రత ఇండక్షన్ స్టవ్‌లతో ప్రస్తుతం అన్ని రకాల వంటలు చేసుకునే సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గ్యాస్ లీకేజీ ప్రమాదాలు తగ్గడంతో పాటు భద్రత పెరుగుతుందని గ్రామస్థులు సీఎంకు వివరించారు. కుప్పంలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ విస్తరణ ద్వారా 7,489 మంది ఎస్సీ, ఎస్టీలు, 39,215 మంది బీసీలు, 7,381 మంది ఓసీ కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపడుతున్నట్లు సీఎంకు అధికారులు వివరించారు. ఈ విధానాన్ని కుప్పం అంతటా విస్తరించి ప్రజల విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా వస్తే చంపేస్తాం... ప్రధాని మోదీకి బెదిరింపులు

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటనకు కొద్ది రోజుల ముందు ఆన్‌లైన్‌లో హత్య బెదిరింపు రావడం కలకలం రేపింది. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు (ఏఎఫ్‌పీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రధాని మోదీ పర్యటనను, ప్రవాస భారతీయులతో జరగనున్న భారీ కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ బెదిరింపు వెలువడింది. వివరాల్లోకి వెళితే, ప్రధాని మోదీ జూలై 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' అనే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ ప్రచారంలో భాగంగా ఫేస్‌బుక్‌లో పెట్టిన ఒక పోస్ట్ కింద 'అబు ముస్తఫా' అనే ఖాతా నుంచి బెదిరింపు కామెంట్ వచ్చింది. "ఈవెంట్ సమయంలో స్టేడియం పైకప్పులు మూసి ఉంచడం మంచిది. లేదంటే, ఆయన తన చావు కోసమే ఆస్ట్రేలియాకు వస్తున్నట్లు అవుతుంది" అని ఆ కామెంట్‌లో పేర్కొన్నారు. ఈ విషయం జూలై 3న ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసుల దృష్టికి వెళ్ళింది. వెంటనే రంగంలోకి దిగిన దర్యాప్తు అధికారులు, బెదిరింపు పోస్ట్ చేసిన ఖాతాకు సంబంధించిన ఐపీ అడ్రస్‌ను గుర్తించినట్లు సమాచారం. అయితే, దర్యాప్తు కొనసాగుతున్నందున ఈ విషయంపై పూర్తి వివరాలు వెల్లడించడానికి ఏఎఫ్‌పీ నిరాకరించింది. ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేసినట్లు ప్రకటించలేదు. ఆస్ట్రేలియా-భారత్ వార్షిక నాయకత్వ సదస్సు కోసం ప్రధాని మోదీ జూలై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో రక్షణ, భద్రత, వాణిజ్యం వంటి కీలక అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ బెదిరింపు నేపథ్యంలో ఆస్ట్రేలియా భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ప్రధాని మోదీ పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఆయన పర్యటన షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు ఉండబోవని అధికారులు స్పష్టం చేశారు.

## రాజకీయాల్లో 20 ఏళ్లు..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు. ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తు కార్యాచరణను ప్రజలతో పంచుకున్నారు. రెండు దశాబ్దాల క్రితం మిడ్జిల్‌లో 'రేవంత్ రెడ్డి'గా మొదలైన తన ప్రస్థానం, నేడు ప్రజల ఆదరాభిమానాలతో 'రేవంతన్న'గా వారి గుండెల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ అద్భుత ప్రయాణం తన జీవితంలో ఒక ప్రత్యేక అధ్యాయమని అభివర్ణించారు. ఈ 20 ఏళ్ల కాలంలో ప్రతి సంఘర్షణలో, ప్రజల కోసం తాను చేసిన ప్రతి పోరాటంలో అండగా నిలిచిన ఆత్మీయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో 'తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడి'గా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అన్నింటికీ మించి 'రేవంతన్న'గా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని మాట ఇచ్చారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ

తీసుకున్నారు. పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే చంద్రిమా భట్టాచార్యను జూన్ మొదటి వారంలో రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. పదవిలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ఆమె తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయాన్ని

శుక్రవారం స్వాధీనం చేసుకుంది. తమదే అసలైన టీఎంసీ అని ప్రకటిస్తూ ఓ సమావేశం కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రితబ్రతతో పాటు ఫిర్హాద్ హకీమ్, జావేద్ ఖాన్, సందీపన్ సాహా, అఖ్రూజమాన్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోదీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోదీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25-26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసరమైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని ర్గి÷నైరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూలంగా ఉపయోగించాం. అందుకే భారత్ ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించిందని చెప్పారు. ఇక పచ్‌పద్రా రిఫైనరీతో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా మరింత బలోపేతమవుతోందని ప్రధాని తెలిపారు. ఈ సమగ్ర ర్గి÷నైరీకి ఏడాదికి 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

## ఇరాన్ సుప్రీం ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం

మరణించిన 86 ఏళ్ల ఖమేనీకి చివరి వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు టెహ్రాన్ నగరానికి తరలివచ్చారు. దేశ జెండాతో కప్పిన ఖమేనీ పార్థివదేహాన్ని నల్ల తలపాగా ఉంచిన శవపేటికలో పెట్టి అంతిమ సందర్శనకు ఉంచారు. అమెరికా దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఖమేనీ కుటుంబ సభ్యుల పార్థివదేహాలనూ ఆయన పక్కనే ఉంచారు. అందులో ఖమేనీ 14 నెలల మనవరాలి చిన్న శవపేటిక అందరి మనసులను కలచివేస్తోంది. ఆ చిన్నారి శవపేటిక పక్కనే ఆమె ఫొటోను కూడా ఉంచారు. వారం రోజుల అంతిమ సంస్కారాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రమే ఖమేనీ పార్థివదేహం టెహ్రాన్‌కు చేరుకుంది. దీంతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం వెలుపల భారీ సంఖ్యలో అభిమానులు, మద్దతుదారులు బారులు తీరారు. శనివారం ఉదయం గ్రాండ్ మొసల్లా ద్వారాలు తెరవగానే వేలాది మంది లోపలికి ప్రవేశించి ఖమేనీకి కన్నీటి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎర్ర జెండాలు చేతబట్టి వచ్చిన మద్దతుదారులు అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. వారి నినాదాలతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం మార్మోగిపోతోంది. 'నా ప్రియమైన నాయకుడికి వీడ్కోలు చెప్పేందుకు వచ్చాను. ఇలాంటి రోజు వస్తుందని ఎన్నడూ ఊహించ లేదు. ఈ విషాదాన్ని చూడకముందే నేను చనిపోయి ఉంటే బాగుండేది' అంటూ ఓ యువకుడు భావోద్వేగానికి గురయ్యాడు. కాగా, రాబోయే మూడు రోజుల్లో ఒక్క టెహ్రాన్‌లోనే 1.5 నుంచి 2 కోట్ల మంది వరకు ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొనే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, అమెరికాతో చర్చలకు ప్రధాన ప్రతినిధిగా వ్యవహరించిన మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ సహా పలువురు ప్రముఖులు ఖమేనీకి నివాళులర్పించారు. తాజా దాడుల్లో మరణించిన రివల్యూషనరీ గార్డ్స్ మాజీ చీఫ్ స్థానంలో నియమితులైన అహ్మద్ వాహిదీ కూడా అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నారు. భారత్ తరఫున బిహార్ గవర్నర్ సయ్యద్ అటా హుస్సైనీన్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరిటా ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. కాగా, సోమవారం వరకు ఖమేనీ పార్థివదేహాన్ని టెహ్రాన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నగరంలో భారీ అంతిమయాత్ర నిర్వహిస్తారు. మంగళవారం నాడు పవిత్ర నగరమైన ఖోమ్‌కు, బుధవారం ఇరాక్‌లోని పవిత్ర ప్రాంతాలకు తీసుకెళ్తారు. గురువారం నాడు ఈశాన్య ఇరాన్‌లోని ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## మన్యంవీరుడు అల్లూరికి ఘన నివాళి

స్వాతంత్య్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. అల్లూరి త్యాగం, ధైర్యం, దేశభక్తి భారత జాతికి చిరస్మరణీయమని ముఖ్యమంత్రి కొనియాడారు. మన్యం వీరుడి పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని మంత్రి లోకేశ్ అన్నారు. 'స్వాతంత్య్ర సమర చరిత్రలో అజరామరమైన అధ్యాయంగా నిలిచారు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలనకు ఎదురొడ్డి అపూర్వ సాహసాన్ని ప్రదర్శించిన మహనీయుడు. ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి యావత్ భారత జాతికి చిరస్మరణీయం. అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా ఆ మహావీరుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాను' అని చంద్రబాబు పోస్ట్ చేశారు. 'మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత స్వాతంత్య్ర ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపిన పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు. దేశభక్తికి, త్యాగనిరతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఆయన పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యం. తెలుగుజాతికి, దేశానికి స్ఫూర్తిప్రదాతగా నిలిచిన అల్లూరి సీతారామరాజు సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద అల్లూరి విగ్రహానికి హోంమంత్రి అనిత పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్యం÷-ర కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి మన్యం వీరుడు అని కొనియాడారు. అల్లూరి దేశభక్తి, ధైర్యం యువతరానికి ఆదర్శమని హోంమంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో అల్లూరి జయంత్యుత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతవరకూ ఆయన త్యాగం ప్రజల గుండెల్లో ఉంటుందన్నారు. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలకు ప్రతీక అని హోంమంత్రి అనిత కొనియాడారు.

# అరుదైన ఏనెగటివ్ రక్తాన్ని ఏడోసారి దానం చేసి ప్రాణాన్ని కాపాడిన వికలాంగుడు గుర్రం శ్యామ్‌కుమార్‌కు ఘనాభినందనలు

**భారత్ వికాస్ పరిషత్ & ఆయుష్ యోగా సేవా సమితి అధ్యక్షులు కండే ఆనంద్ గురూజీ**



**నంద్యాల సిటీ బ్యూరో జూలై 4 ( నంది పత్రిక )** విజయా బ్లడ్ బ్యాంక్‌లో రక్తహీనతతో బాధపడుతున్న ఒక మహిళకు అత్యవసరంగా అవసరమైన అత్యంత అరుదైన ఏనెగటివ్ రక్తాన్ని వికలాంగుడైన గుర్రం శ్యామ్‌కుమార్ స్వచ్ఛందంగా దానం చేసి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటివరకు ఆయన ఏడు సార్లు రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడడంలో భాగస్వామి కావడం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ , ఆయుష్ యోగా సేవా సమితి అధ్యక్షులు కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ, "శారీరకంగా వికలాంగుడైనా, గుర్రం శ్యామ్‌కుమార్ మానసికంగా ఎంతో గొప్ప వ్యక్తి. శరీరంలో ఒక అవయవ లోపం ఉన్నా, మనసులో సేవాభావం, దయ, మానవత్వం నిండుగా ఉన్నాయి. ఈ రోజుల్లో సంపూర్ణ ఆరోగ్యంతో, అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న ఎంతోమంది రక్తదానం చేయడానికి ముందుకు రావడం లేదు. అలాంటి పరిస్థితిలో శ్యామ్‌కుమార్ ఏడుసార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలవడం నిజంగా ప్రశంసనీయమైన విషయం. వికలాంగత్వం శరీరానికే పరిమితం, సేవా సంకల్పానికి కాదు అనే విషయాన్ని ఆయన తన కార్యాచరణతో నిరూపించారు" అని కొనియాడారు. అలాగే గుర్రం శ్యామ్‌కుమార్ టెట్ పరీక్ష రాయడానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సద్దాం , బాబా ఆనంద్ గురూజీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆనంద్ గురూజీ, శ్యామ్‌కుమార్‌కు టెట్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, పరీక్షకు వెళ్లి రావడానికి అవసరమైన ప్రయాణ ఖర్చులను కూడా తానే భరిస్తానని ప్రకటించారు. అంతేకాకుండా, ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఇతర వికలాంగులు కూడా తన దృష్టికి వస్తే, వారికి తమ వంతు ఆర్థిక సహాయం అందించి వారి విద్య, ఉద్యోగ లక్ష్యాలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ మంచి విషయాన్ని ఆనంద్ గురూజీ దృష్టికి తీసుకువచ్చిన సద్దాం , బాబాలను కూడా ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో అవసరమైన వ్యక్తులను గుర్తించి, వారికి సహాయం అందేలా చేయడం కూడా గొప్ప సామాజిక సేవేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ ప్రజలకు పిలుపునిస్తూ, "గుర్రం శ్యామ్‌కుమార్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. రక్తదానం చేయడం అంటే ఒకరి ప్రాణాలను కాపాడడమే. వికలాంగుడైన శ్యామ్‌కుమార్ చూపిన సేవాస్ఫూర్తి ప్రతి సకలాంగునిలో ఉండాలి. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి తమ వంతు సేవ చేయాలి. రక్తదానం మహాదానంఁ ఒక యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది" అని విజ్ఞప్తి చేశారు. గుర్రం శ్యామ్‌కుమార్ చేసిన ఈ సేవ సమాజానికి ఒక స్ఫూర్తిదాయక సందేశం. ఆయన సేవాభావం మరెందరికో ప్రేరణగా నిలిచి, స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి ఊతమివ్వాలని, మరెందరో యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని భారత్ వికాస్ పరిషత్, ఆయుష్ యోగా సేవా సమితి మరియు విజయా బ్లడ్ బ్యాంక్ ఆకాంక్షించాయి.

# పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు.



**- ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం**

**- కొత్త స్తంభాలు వేసి.. వదిలేసిన వైనం**

**- విద్యుత్ స్తంభాలకు తీగలు ఏర్పాటు చేయాలి -సిపిఎం**

**నంది పత్రిక ఆత్మకూరు..** మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీలో ఎన్ లక్ష్మీ ఇంటి ముందర గల ఒక విద్యుత్ స్తంభం తీవ్రంగా దెబ్బతిని, ఏ క్షణమైనా కూలిపోయే స్థితిలో ఉంది. వీటి స్థానంలో కొత్త స్తంభం వేసి ఐదు సంవత్సరాలైనా నేటికి విద్యుత్ తీగ లాగకపోవడం, విద్యుత్ వైర్లు లాగడానికి ఉంచినటువంటి పరికరాలను కూడా తీసుకెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ప్రమాదకర పరిస్థితిపై స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ సిపిఎం నాయకులు మరియు కాలనీ ప్రజలు శనివారం నాడు కాలనీలో నిరసన చేపట్టారుఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, శాఖ కార్యదర్శి షైక్ ఇస్మాయిల్ లు మాట్లాడుతూ కాలనీలోని ఎం లక్ష్మి ఇంటి ముందర గల ప్రధాన వీధిలో ఉన్న ఒక సిమెంటు విద్యుత్ స్తంభం అడుగు భాగంలో పూర్తిగా విరిగిపోయి, కేవలం లోపల ఉన్న ఇనుప తీగలపై ఆగి ఉంది. స్తంభం ఒక వైపుకు బాగా వంగి ఉండటంతో, అది ఎప్పుడు ఎవరి మీద పడుతుందోనని స్థానికులు వణికిపోతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తిరిగే ఈ ప్రాంతంలో భారీ ప్రమాదం పొంచి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రమాదకరంగా ఉన్న ఈ పాత స్తంభాన్ని తొలగించి, వెంటనే నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలి.



**అధికారుల నిర్లక్ష్యం:** పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా "రేపు మాపు" అంటూ కాలయాపన చేస్తున్నారని, ఏదైనా ప్రాణనష్టం జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. భద్రత ముఖ్యంగా కాలనీలో వేలాడుతున్న విద్యుత్ తీగలను కూడా సరిచేసి, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. గాలులు వీచినప్పుడు లేదా వర్షం పడినప్పుడు స్తంభం ఊగుతోందని, ఆ సమయంలో భయంతో ఇళ్లలోనే ఉండిపోతున్నామని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, పెను ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీ ప్రజలు నాగరాజు, నూర్ అహ్మద్,గూడ్ సా, సయ్యద్ ఇస్మాయిల్, భాష, ఎన్. లక్ష్మి, కృష్ణవేణి, రాములమ్మ,నాగమ్మ, అమినాబి,పార్వతమ్మ, లక్ష్మీదేవి,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనలో 'ఎస్ఐఆర్' కీలక దశ





**జులై 14 వరకు యంత్రాంగం క్షేత్రస్థాయిలోనే ఉండాలి**

**ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు చివరి వరకు వేచి చూడొద్దు**

**కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఓటరు జాబితా ప్రక్షాళనలో కీలక దశ అని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో), నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శనివారం ఆయన కుమ్మరిగేరి (218, 226), ఛత్రిబాగ్ (215), రాంబొట్ల గుడి (233, 237), అశోక్‌నగర్ (28, 29) పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, అదనపు ఏఈఆర్వోలు, ఏఈఆర్వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు విధులు కేటాయించిన యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలోనే ఉండాలని, అత్యల్ప పురోగతి నమోదైన పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జులై 14తో ఎన్యూమరేషన్ దశ ముగియనున్న నేపథ్యంలో ఓటర్లు చివరి వరకు వేచి ఉండకుండా తమ ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన సమర్పించాలని సూచించారు.

ఫారాలు అందకపోయినా, సమర్పించడంలో ఇబ్బందులు ఉన్నా లేదా ఏవైనా సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్‌వోను వెంటనే సంప్రదించాలని కోరారు. రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలు కూడా బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజు, తిప్పన్న, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మీరు చాలా పాప్యులర్... ఉషా వాన్స్‌పై ట్రంప్ ప్రశంసలు

భారత సంతతికి చెందిన తొలి అమెరికన్ సెకండ్ లేడీగా గుర్తింపు పొందిన ఉషా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అర్ధాంగి ఉషా వాన్స్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉషా వాన్స్ నిర్వహిస్తున్న పిల్లల అక్షరాస్యత పోడ్‌కాస్ట్‌కు ట్రంప్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వైట్‌హౌస్‌లో మీరు చాలా పాప్యులర్. మిమ్మల్ని అందరూ ఇష్టపడతారు" అని ఉషాను ఉద్దేశించి అన్నారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో ఉషా వాన్స్ నిర్వహిస్తున్న 'స్టోరీటైమ్ విత్ ది సెకండ్ లేడీ' కార్యక్రమం కోసం వారు ఓవల్ ఆఫీసులో కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రంప్, ఉషా కలిసి వైట్‌హౌస్ హిస్టారికల్ అసోసియేషన్ ప్రచురించిన 'ప్రెసిడెంట్స్ ప్లే!' అనే పిల్లల పుస్తకాన్ని చదివారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని ట్రంప్ పేర్కొన్నారు. దీనికి ఉషా బదులిస్తూ, ఓవల్ ఆఫీసులోకి పిల్లలను ఆహ్వానించినందుకు అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను కూడా ట్రంప్ మెచ్చుకున్నారు.

# అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా టూరిజం అధికారిని కే.విజయలక్ష్మి**



**నంద్యాల బ్యూరో, జులై 04(నంది పత్రిక):-** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలని జిల్లా టూరిజం అధికారిని కె.విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ అల్లూరి సీతారామరాజు129 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం అధికారిని విజయలక్ష్మి మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర మహా సంగ్రామంలో మహోజ్వల శక్తిగా వెలుగొందారని, అల్లూరి సీతారామరాజు విజయనగరం సమీపంలోని పాండ్రంగిలో జన్మించారని, ఆరవ తరగతి చదువుతున్న వయసులోనే తండ్రిని కోల్పోవడం ఆయన జీవితంలో పెనుమార్పులే తీసుకువచ్చిందన్నారు. కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవారని, జ్యోతిష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నారని, వీటితో పాటు సంస్కృతం, ఆయుర్వేదం కూడా నేర్చుకున్నారన్నారు. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారని, శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేవన్నారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాడిన మహా వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ లో జన్మించడం అందులో మన తెలుగువాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమన్నారు. గిరిజన ప్రజల అభ్యున్నతికి పాటుపడిన అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ళ వయసులోనే అమరవీరుడయ్యాడని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం తెల్లవారితో పోరాడిన మహావీరుడు అల్లూరి సీతారామరాజును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుబాకర్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ కు చక్రాల కుర్చీ అందజేసిన నంద్యాల లయన్స్ క్లబ్

**వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం చక్రాల కుర్చీ అందించాం:**

**లయన్స్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ.**

**లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ డీఎం మాధవి లత**



**నంద్యాల సిటీ బ్యూరో జులై 4 ( నంది పత్రిక )** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నంద్యాల ఆర్ టి సి బస్టాండ్ లో దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం చక్రాల కుర్చీ అందజేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవి లతకు వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం సహకారం అందిస్తామని అన్నారు. గత వారం రైల్వే స్టేషన్ కు రెండు చక్రాల కుర్చీలు అందజేశామని గుర్తు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు మాట్లాడుతూ 2025- 26 సంవత్సరంలో దాదాపు 200 సేవా కార్యక్రమాలు నిర్వహించామని చివరి కార్యక్రమం గా దివ్యాంగులకు, వృద్ధులకు ఉపయోగపడే సేవా కార్యక్రమం చేయడం సంతోషాన్ని కలిగించింది అన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవి లత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వీల్ చైర్ అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ కిషోర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ భాస్కర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డీ.కే. మూర్తి, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు సుబ్బరాజు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య, నూతన అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేయనున్న సందీప్, సీనియర్ సభ్యులు యూసఫ్ పాల్గొన్నారు.

# మైనారిటీ యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

**విజయవాడలో భారీ 'మెగా జాబ్ మేళా' రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 4 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11న విజయవాడలోని ముసాఫిర్ ఖానా (పంజా సెంటర్)లో భారీ 'మెగా జాబ్ మేళా' నిర్వహించనున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు. నంద్యాలలోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనారిటీ యువత నిరుద్యోగులుగా ఉండకూడదనే ఉద్దేశంతో, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో మైనారిటీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో సుమారు 60 నుండి 70 ప్రముఖ కంపెనీలను ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నట్టు తెలిపారు. గత ఐదేళ్ల వైస్సార్సీపీ పాలనలో నిరుద్యోగ యువతకు ఎటువంటి ఉపాధి కల్పించని గత ప్రభుత్వం, నేడు అనవసర విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం అందేలా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను యువత అందిపుచ్చుకోవాలని కోరారు. జులై 11న నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో హాజరై, తమకు లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి కి పితృ వియోగం.



**బేతంచెర్ల జులై 4 ( నంది పత్రిక ).** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యన్.రంగ నాయుడు తండ్రి సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఎర్రగుడి రాముడు అనారోగ్యంతో, కర్నూలు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ,4-7-2026 తేదీ శనివారం మధ్యాహ్నం12 గం.30ని.లకు కోలుకోలేక దివంగతులు అయ్యారు . ఆయన మృతికి జోహార్లు అర్పిస్తూ, జిల్లా కార్యవర్గ సభ్యులు,జిల్లా సమితి సభ్యులు,మండల పట్టణ కార్యదర్శులు,పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పార్టీ సానుభూతి పరులు, శ్రేయోభిలాషులు, బంధువులు, మిత్రులు అంతిమ యాత్ర రేపు ఉదయము 10 గంటలకు ప్రారంభ మగును.కావున డోన్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం నకు సకాలంలో చేరుకొని పాల్గొనాలని, సిపిఐ బేతంచెర్ల మండల కార్యదర్శి భార్గవ్ యన్నా, సిపిఐ బేతంచెర్ల మండల సమితి సభ్యులకు, డోన్ కు తరలి రావాలని తెలి పారు.

# వైసిపి ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మిద్దె పోగు జేమ్స్ మృతి

### పార్టీకి తీరని లోటు కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఆదిమూలపు సతీష్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మిద్దె పోగు జేమ్స్ గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకున్న వెంటనే, కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ గ్రామానికి చేరుకుని జేమ్స్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ తరపున వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జడ్పిటిసి ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి, రేమట సంపత్ కుమార్, కోడుమూరు నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు లక్ష్మీకాంత రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి





**ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి**

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి**

**విద్యారంగ సమస్యలు పరిష్కరించలేని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం దగ్గర ధర్నా**

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయంలోకి గేట్లు తోచుకుంటూ చొచ్చుకెళ్లిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సింగరాజన్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు, నాసర్ జి**

**కర్నూల్ సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం విద్యారంగ సమస్యలు పరిష్కరించలేని కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం నిరసిస్తూ కలెక్టరేట్ కార్యాలయంలోకి ఏఐఎస్ఎఫ్ నాయకులు చొచ్చుకెళ్లి నినాదాలతో దద్దరిల్లిన కలెక్టరేట్ కార్యాలయం.. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సింగరాజన్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు నాసర్ జి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో అధికారంలోకి వస్తేనే విద్యార్థులకు హామీలు నెరవేరుస్తామని ఇచ్చేటువంటి హామీలు తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందక విద్యార్థులు కోర్సులు పూర్తి చేసుకున్న వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు యువకు ఇబ్బందులకు ఎదుర్కొంటూ ఉద్యోగాలకు దూరమవుతున్నటువంటి పరిస్థితిలో ఏర్పడిందన్నారు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలు స్కాలర్షిప్ బకాయిలు అన్ని కలిపి 10400 కోట్ల రూపాయల విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్.. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే 100 రోజుల్లో రద్దు చేస్తామని ఇవ్వగలం పాదయాత్రలో హామీ ఇచ్చిన నారా లోకేష్ గారు నేడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న జీవో నెంబర్ 77 పైన ఏమాత్రం మాట్లాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు పెరిగిన ధరలకుఅనుగుణంగా మెస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అద్దె భవనాలలో ఉన్న హాస్టల్స్ కు సొంత భవనాలు కేటాయించాలని పేర్కొన్నారు.. రాష్ట్రంలో కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఫీజుల దోపిడీ అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఫణీంద్ర మస్తాన్ కుల్లాయిస్వామి చలపతి సాయికుమార్ నాగభూషణం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యామిని షణ్ముఖ ప్రియా జ్యోతిక సోమన్న హనుమంతురాయుడు ప్రవీణ్ శశి మహేంద్ర రవికుమార్ అరుణ్ చంద్ర శివకుమార్ సాదిక్ రాజశేఖర్ రంగస్వామి శరత్ అశోక్ , వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

# పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

### కలెక్టర్‌ను కలిసిన సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తో రామకృష్ణ మాట్లాడుతూ కర్నూల్ నగర శివార ప్రాంతంలోని బి తాండ్రపాడు దగ్గర ఉన్న సర్వే నెంబర్

341/1, 341/2, 342/2బీ, 344/1 లో దాదాపు 650 కుటుంబాలు మరియు సర్వే నెంబరు 123లో దాదాపు 350 కుటుంబాలు గత నాలుగు సంవత్సరాలుగా నివాసం ఉంటూ ఉన్నారు వారందరూ దాదాపుగా వెయ్యి కుటుంబాలు గత నాలుగు సంవత్సరాలుగా ఉంటున్నారు వీరందరూ కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటు ఉన్నారు . వారందరూ కూడా ఇంటి స్థలము లేక కుటుంబాలను పోషించుకోవడంలో పూర్తిగా ఇబ్బందులు పడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న ఇంటి అద్దెలను కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న వారందరూ గత నాలుగు సంవత్సరాల క్రితం పైన తెలియజేసిన సర్వే నెంబర్లలో గుడిసెలు వేసుకొని నివాసముంటు ఉన్నారు వారందరికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలము లేని ప్రతి పేదవాడికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని పేదలకు హామీ ఇవ్వడం జరిగినది అందులో భాగంగా గత నాలుగు సంవత్సరాల నుండి నివాసముంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కలెక్టర్ ని కోరగా కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయం పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత మేరకు పేదలకు సాయం చేసే దానికోసం కృషి చేస్తానని సిపిఐ నాయకత్వానికి కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కె .రామకృష్ణ తో పాటు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి .గిడ్డయ్య జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి విశాలాంధ్ర బ్రాంచ్ మేనేజర్ నాగరాజు కలెక్టర్ కలిసిన వారిలో ఉన్నారు.

## నంద్యాలలో ఉస్మానియా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 2వ బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎం.ఎం.డి ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 4 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని నడిగడ్డ (నబి నగర్) ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఉస్మానియా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 2వ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .ఎం.డి.ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాలుగా ఉస్మానియా స్కూల్ నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసాన్ని సంపాదించిందని కొనియాడారు. ఆ విశ్వాసంతోనే నబి నగర్ ప్రాంతంలో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పిల్లల ఉన్నత విద్య, ఉజ్వల భవిష్యత్తు కోసం అన్ని విధాలుగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే పాఠశాల యాజమాన్యం ఇదే నిబద్ధతతో నాణ్యమైన విద్యను అందిస్తూ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.



# నూనెపల్లె మార్కెట్ యార్డ్ పరిరక్షణకై ప్రత్యక్ష పోరాటం

### జులై 18 న నంద్యాలలో సత్యాగ్రహ దీక్ష రాయలసీమ సాగునీటి సాధన సమితి.



**నంద్యాల సిటీ బ్యూరో 4 ( నంది పత్రిక )** నూనెపల్లె మార్కెట్ యార్డ్ కు సంబంధించిన భూమిలో రెండు ఎకరాలను తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఉపసంహరించుకుని మార్కెట్ యార్డ్ ను పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. మార్కెట్ యార్డు పరిరక్షణ కోసం శనివారం నంద్యాల శివారులోని ఒక ప్రైవేటు స్థలంలో సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి అద్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బొజ్జా దశరథరామిరెడ్డి, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. మార్కెట్ యార్డు స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ ఇప్పటికే భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారనీ, అలాగే సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి నేతృత్వంలో ప్రజా సంఘాలు న్యాయశాఖామాత్యులు ఎన్ .ఎం.డి.ఫరూఖ్ కూడా మార్కెట్ యార్డును కాపాడాలని కోరినప్పటికీ నేటికి కూడా ప్రభుత్వం నుంచి ఏ స్పందన రాకపోవడం విచారకరమని అన్నారు. రైతాంగానికి ఎంతో ఉపయోగపడే మార్కెట్ యార్డును రాజకీయ పార్టీలకు కేటాయించడాన్ని ఆక్షేపిస్తూ ఇది అధికార భూ ఆక్రమణగా సమావేశం వర్ణించింది. ఈ నేపథ్యంలో ప్రజా, ప్రభుత్వ ఆస్తులను, మార్కెట్ యార్డును పరిరక్షించుకోవడానికి ప్రజలతో కలిసి భవిష్యత్తు కార్యాచరణను నిర్వహించాలని సమావేశం అభిప్రాయపడింది.

ఇందులో భాగంగా జులై 18 వ తేదీన నంద్యాల పట్టణంలో పెద్దఎత్తున సత్యాగ్రహ దీక్ష చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ప్రజల ఆస్తుల పరిరక్షణకు ప్రజలంతా సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైందని ప్రజలు ఈ సత్యాగ్రహ దీక్షకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, ప్రముఖ న్యాయవాది శంకరయ్య, ఏరువ రామచంద్రారెడ్డి, మహర్షి వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు సోమన్న పరిరక్షణ నాయకులు మురళీధర్ రెడ్డి, జాతీయ బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చింతలయ్య, రైతునగరం క్రిష్ణారెడ్డి, క్రిష్టియన్ జెఏసి నాయకులు జానయ్య, శివకుమార్ రెడ్డి, జానోజాగో నాయకులు మహబూబ్ భాష, మనోజ్ కుమార్ రెడ్డి, న్యాయవాది అసదుల్లా, నూనెపల్లె మురళి, భాస్కర్ రెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నదుల పరివాహక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలి






**నదీ తీరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగర పరిధిలోని నదుల పరివాహక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శనివారం ఆయన సంకల్‌బాగ్ వద్ద తుంగభద్ర నది, రాజ్ విహార్ వద్ద హంద్రీ నది, వినాయక ఘాట్ నుంచి జొహరపురం వరకు కే.సీ. కెనాల్ ఉపనది పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతిరోజూ వాకింగ్‌కు వచ్చే ప్రజలకు నదుల పరివాహక ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నదీ తీరాల్లో చెత్త వేయకుండా పరిసర ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇంటింటి చెత్త సేకరణలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సంకల్‌బాగ్‌లోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ‘సర్’... కేంద్రమంత్రి కుమారస్వామి సంచలన వ్యాఖ్యలు

కర్ణాటకలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అర్థరహితమని, దీనిని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డీ. కుమారస్వామి డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఆరోపిస్తూ శనివారం ఆయన బెంగళూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
“ఇప్పటివరకు జరిగిన ఈ సవరణ ప్రక్రియకు ఎటువంటి ప్రాతిపదిక లేదు.

దీనిని పూర్తిగా రద్దు చేయాలన్నదే మా ప్రధాన డిమాండ్” అని కుమారస్వామి స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల అధికారులు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నివేదిక సమర్పించారని, వారి ఆదేశాల కోసం నిరీక్షిస్తున్నామని తెలిపారు.

# రాయలసీమ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ,జగన్కు సవాల్ విసిరిన పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయంలో రాయలసీమలో జరిగినటువంటి అభివృద్ధి గురించి అలాగే 2019 – 24 మధ్య జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ వైసీపీ అధినేత జగన్మోహనారెడ్డికి సవాల్ విసిరారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కర్నూలు నందు పార్టీ నాయకులు ఆకెపోగు ప్రభాకర్ కైపా పద్మలత రెడ్డి వై నాగేశ్వరరావు యాదవ్ మీన్నప్ప తో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక మీడియా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చినది మొదలుకొని రెండు సంవత్సరాల కాలంలో రాయలసీమ అభివృద్ధి కోసం ఎంతో పాటుపడిందని రాయలసీమ జిల్లాలలోని ప్రతి జిల్లాకు కూడా ఏదో ఒక రకంగా పారిశ్రామికంగా అభివృద్ధి పరచాలన్న ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ అనుక్షణం పాటుపడుతు న్నారని, ఇందులో భాగంగా నిన్నటి దినము కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లి గ్రామం నందు రాయలసీమ ఉక్కు ఫ్యాక్టరీకి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రానున్న రెండు సంవత్సరాల కాలంలో ఈ ఫ్యాక్టరీలో ఉక్కు తయారుకానుందని, ఇందులో వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలియజేస్తూ గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు పర్యాయాలు శంకుస్థాపనలు చేసి మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తానని ఐదు సంవత్సరాల జగన్ పాలనలో కనీసం ఒక అంగుళం కూడా అభివృద్ధి చేయలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు పరిశ్రమము పట్టించుకున్న పాపాన పోలేదని గుర్తు చేశారు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు విడతల్లో ఈ ఫ్యాక్టరీని పూర్తి చేసేందుకు మొదటి విడతగా 4500 కోట్లు రెండవ విడతగా 11850 కోట్లు హెచ్చించి ఈ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు పర్యావరణానికి అనుకూలంగా స్టీల్ ఫ్యాక్టరీ దక్షిణ భారతదేశంలోనే తక్కువ కార్బన్ ఉత్పాదకత కలిగిన సామర్థ్యంతో ఉత్పత్తి చేయడం జరుగుతుందని తెలిపార్. 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ఉక్కు ఫ్యాక్టరీని పూర్తి చేస్తాను యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గొప్పగా చెప్పారు కానీ చేసింది శూన్యం అదే చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారము ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పనులను పూర్తి చేసేందుకు సిద్ధపడ్డారని తెలియజేశారు. రాయలసీమ అంటే కరువు కాటకాలకు నిలయంగా ఉన్నట్లు గమనించిన చంద్రబాబు నాయుడు రాయలసీమ అభివృద్ధికై సాగు తాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపుగా 120484 కోట్లు రక్షించారని 2026 27 బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించారని రాయలసీమ ప్రాంతంలోని తుంగభద్ర గోరకల్లు శ్రీశైలం ఇతర సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులపై 610 కోట్లు కేటాయించడం జరిగిందని హంద్రీనీవా విస్తరణ కోసం 3873 కోట్లు ఖర్చు చేసి రాయలసీమ చివరి ఆయకట్టు భూములకు నిరంధించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని మాట తప్పము మడిమతిప్పను అని గొప్పగా చెప్పుకునే వైఎస్ఆర్సిపి వారు రాయలసీమ ప్రాంత అభివృద్ధికి చేసిందేమిటో వారు కనీసం రాయలసీమ ఉక్కు ఫ్యాక్టరీ కి ప్రహరీ గోడ కూడా నిర్మించలేకపోయారు అన్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాలోని పూర్వకలను పారిశ్రామిక హక్కుగా అలాగే అనంతపురం జిల్లాలో కియా మోటార్స్ పరిశ్రమను తిరుపతిలో రాయల్ ఎన్ఫీల్డ్ ను తీసుకొని వచ్చిన ఘనత వారిదని, త్వరలో కర్నూలు జిల్లాకు హైకోర్టు బెంచ్ రానున్నదని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అరాచకాలకు తట్టుకోలేక రాయలసీమ ప్రాంతంలోని ఎన్నో పరిశ్రమలు పరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయని ఇందులో అమర్ రాజా వంటి పరిశ్రమలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి మతిస్థిమితం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి ఏదో ఒకరకంగా ప్రజలలో కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయాలని రోజుకు ఒక మాట మాట్లాడుతున్నారు తాను అధికారంలోకి వచ్చిన తక్షణమే అమరావతిలో నిర్మించబడినటువంటి ప్రజావేదికను కూల్చివేతతో తన దుష్ట పాలనను మొదలుపెట్టాడు అమరావతి రాజధానిని విస్మరించి రాజధానికి భూములు ఇచ్చిన రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేయడమే కాక మూడు రాజధానులు అంటూ కొత్త నాటకానికి తెర తీశారు విశాఖపట్నం అమరావతి కర్నూలు రాజధానులు అంటూ తన సహజ నైజాన్ని బయట పెట్టుకున్నాడు తరువాత అమరావతి రాజధానికి కూటమి ప్రభుత్వము కట్టుబడి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంతో దిక్కుతోచని జగన్మోహన్ రెడ్డి మరల మావిగన్ కొత్త నాటకం మొదలు



పెట్టాడు. తర్వాత అమరావతి రాజధాని పరిరక్షణ పేరుతో అమరావతిపై తన రౌడీ మూకలను ఉసిగొలిపి దాడిలకు పాల్పడేందుకు కుట్రలు చేశాడు అది విడిసి కొట్టడంతో మరల విజయవాడ ఆంధ్ర రాజధాని అంటూ మరోమారు తన నైజత్వాన్ని బయట పెట్టుకున్నారు ఇలా ప్రతిసారి అమరావతి రాజధానిపై విషం చిమ్ముతున్న జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతము కూటమి ప్రభుత్వం హయాంలో అమరావతి ప్రాంతంలో జరుగుతున్నటువంటి నిర్మాణపు పనులను చూసి ఓర్వలేక ఇలా మానసిక రుగ్మతతో రోజుకు ఒక రాజధాని పేరు చెబుతూ రాబోయే ఎన్నికలలో మావిగన్ రాజధాని అంటూ ఎన్నికలకు సిద్ధమవుతానని చెప్పారు మేము జగన్లా కాకుండా 2014లో అమరావతి రాజధాని అన్నాం 2019లో 2024లో అమరావతి కే కట్టుబడి నిర్మాణము పనులను కొనసాగిస్తున్నాము రానున్న 2029 ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని నినాదంతోనే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ కు ఏకైక రాజధాని అమరావతిని ఇది చంద్రబాబు నాయుడు తీసుకున్న దృశకల్పమని దానిని పార్టీ అన్నివేల సమర్థిస్తూ ముందుకు వెళతామని ఇందుకు రాష్ట్ర ప్రజల సంపూర్ణ సహకారం కూడా అవసరమని వారు విన్నవిస్తూ, వైసిపి నాయకులు కాలయాపన కోసం కబుర్లు చెప్పడం కాకుండా రాష్ట్ర ప్రజల కోసం ఏదైనా ఉపయోగపడే సలహాలు సూచనలు ఉంటే ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చౌకబారు కార్యక్రమాలు మాటలతో ఉన్న 11 సీట్లను కూడా పోగొట్టుకోకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్రం రామకృష్ణుడు హనుమంతరావు చౌదరి పి రవికుమార్ మొదలగు వారు పాల్గొన్నారు

# 18 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై రామకృష్ణ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు




**నంద్యాల సిటీ బ్యూరో జులై 4 ( నంది పత్రిక )** నంద్యాలలోని స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ( ఎం.బి.ఏ. 2006 – 2008) బ్యాచ్ విద్యార్థుల "మహా పునర్మిళనం" కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. 18 సంవత్సరాల క్రితం ఇదే కళాశాలలో కలిసి విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులంతా మరోసారి ఒకే వేదికపై కలుసుకునేందుకు "ది గ్రాండ్ రీయూనియన్ మరపురాని 18 సంవత్సరాల అనంతరం" పేరుతో ఈ ఆత్మీయ కలయికను నిర్వహించారు. ఈ వేడుకను సంప్రదాయబద్ధంగా 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభించారు.

**బి. రవికృష్ణ స్వాగత ప్రసంగం:** కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ బి. రవికృష్ణ స్వాగతం పలుకుతూ భావోద్వేగ భరితంగా మాట్లాడారు. "ఈ రోజు మనమంతా ఇక్కడ కలవడం ఒక మధురమైన అనుభూతి. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల కేవలం చదువును మాత్రమే చెప్పలేదు, మన జీవితాల విజయానికి ఒక బలమైన పునాది వేసింది. 18 ఏళ్ల క్రితం విద్యార్థులుగా ఉన్నప్పుడు మనలో ఉన్న వేదిక భయాన్ని (స్టేజ్ ఫియర్) తొలగించి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో మాట్లాడే ధైర్యాన్ని, సంస్కారాన్ని నేర్పింది ఇదే వేదిక, ఇదే డయాస్, ఇదే పోడియం. నా వృత్తి జీవితంలో నేను ఈ స్థాయికి చేరుకోవడానికి సరైన దిశానిర్దేశం చేసి, నిరంతరం మార్గనిర్దేశనం చేసిన పూజ్యులు రామకృష్ణుడు సార్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను."

**శ్రీ కృష్ణుడు ప్రసంగం:** ఒకప్పటికళాశాల అధ్యాపకులు, ప్రస్తుత శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ అధ్యాపకులు శ్రీ కృష్ణుడు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను చూసి ఎంతో ఆనందించారు. "నా విద్యాబోధన ప్రయాణంలో డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి సారు నాకు ఎల్లప్పుడూ కొండంత అండగా నిలిచారు. ఆ సమయంలో విద్యార్థుల క్రమశిక్షణ, బాధ్యతల విషయంలో సార్ నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. గురువుగా విద్యార్థులైన మీతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఆ రోజుల్లో మీరు చేసిన అల్లరి, పనులు, చదువుపై చూపిన శ్రద్ధ... మిమ్మల్ని ఈ రోజు ఇంతటి ఉన్నత స్థానాల్లో చూస్తుంటే అవన్నీ మళ్లీ నా కళ్లముందు కదలాడుతున్నాయి. మిమ్మల్ని 18 ఏళ్ల తర్వాత ఇలా ఒకే వేదికపై చూడటం నాకు మాటల్లో చెప్పలేనంత సంతోషాన్ని ఇస్తోంది. మీ అందరిపై నా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి."

**డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్య సందేశం:** కళాశాల అధినేత, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ సుదీర్ఘ సందేశాన్ని ఇచ్చారు. "మిమ్మల్ని అందరినీ ఇన్నేళ్ల తర్వాత ఒకే చోట చూడటం నాకెంతో ఆనందంగా ఉంది. కాలం చాలా వేగంగా మారిపోయింది. 18 సంవత్సరాల క్రితం యవ్వనంలో ఉన్న మీ రూపాలకు, కుటుంబ బాధ్యతలతో పరిణతి చెందిన మీ ప్రస్తుత రూపాలకు చాలా తేడా వచ్చింది. అందుకే మిమ్మల్ని చూడగానే మొదట ఎవరిని ఎవరో కూడా వెంటనే గుర్తుపట్టలేకపోయాను. అయితే, జీవితంలో విజయం సాధించి ఇక్కడితోనే ఆగిపోవద్దు. మనం కేవలం గూగుల్ లో సమాచారం వెతుక్కునేందుకే పరిమితం కాకూడదు. మన పిల్లల కోసం, రాబోయే తరం కోసం, సమాజం కోసం మన జ్ఞానాన్ని, అనుభవాన్ని పంచుకోవాలి. నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత విద్యార్థులకు సరైన మార్గదర్శకులుగా నిలవాలి. గుర్తుపెట్టుకోండి... మనం సంపాదించిన జ్ఞానం ఎప్పటికీ వృథా కాదు; దాన్ని ఇతరులకు పంచుతున్న కొద్దీ మన జ్ఞానం మరింత పెరుగుతుంది. విద్యా రంగంలో సంస్కరణలు ఎంత ముఖ్యమో చెప్పడానికి ఒక ఉదాహరణ... ప్రస్తుతం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సుమారు 6,00,000 గురుకులాలు, 72 విశ్వవిద్యాలయాలు, 1,830 ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు విస్తరించి విద్యా సేవలు అందిస్తున్నాయి. సమాజ శ్రేయస్సు కోసం, దేశ ప్రగతి కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తులకు మనం ఎల్లప్పుడూ అండగా నిలవాలి. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు మీ అందరికీ నా ధన్యవాదాలు."

**గురువందనం సన్మాన కార్యక్రమం:** ఉపన్యాసాల అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి తమ గురువుల పట్ల కృతజ్ఞతను చాటుకున్నారు. విద్యాసంస్థల అధినేత లిలిడాక్టర్ జి. రామకృష్ణారెడ్డి నీ, అలాగే తమకు పాఠాలు బోధించిన ప్రియతమ అధ్యాపకులు లిలికృష్ణుడు సార్ కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం, కళాశాల యాజమాన్యం తరపున పూర్వ విద్యార్థులందరికీ ఈ మధుర స్మృతికి గుర్తుగా ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. పాత స్నేహితులు, గురువులతో కలిసి దిగిన గ్రూప్ ఫొటోలతో ఈ మహా పునర్మిళన వేడుక అత్యంత సంతోషకరమైన వాతావరణంలో ముగిసింది.



## బీఎల్ఏల సహకారం కీలకం : కర్నూలు అసెంబ్లీ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

### ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఏల భాగస్వామ్యం మరింత పెంచాలి

### ఆదివారం కొనసాగనున్న 'స్పెషల్ క్యాంపెయిన్ డే'

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మరో పది రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఈ నెల 14తో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగియనున్నందున చివరి వరకు వేచి ఉండకుండా పెండింగ్లో ఉన్న ఫారాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చివరి రోజుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ముందుగానే ప్రక్రియ పూర్తి చేయడం అవసరమన్నారు.బీఎల్వోలతో సమన్వయం చేసుకుంటూ బీఎల్ఏలు మరింత చురుకుగా పనిచేయాలని, మిగిలిన ఓటర్లను గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పూరింపు, తిరిగి ఫారాల స్వీకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని కోరారు. జులై 10వ తేదీలోగా సాధ్యమైనంత వరకు ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం నిర్వహించే 'స్పెషల్ క్యాంపెయిన్ డే'ను సద్వినియోగం చేసుకుని బీఎల్వోలతో పాటు బీఎల్ఏలు సైతం ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలో సహకరించాలని కోరారు.ఎన్యూమరేషన్ ఫారానికి స్టాంప్ సైజు ఫోటో చెల్లుబాటు కాదని, తప్పనిసరిగా పాస్పోర్ట్ సైజు ఫోటోను అతికించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేషన్ ఫాంపై సంతకం చేసి, తల్లి లేదా తండ్రి లేదా పూర్వీకుల ఓటరు వివరాలను పూర్తిగా నమోదు చేసి సంబంధిత బీఎల్వోకు అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఏఈఆర్వోలు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

### పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా? :

### స్వయంగా పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి:




**శిరివెళ్ల:(నంది పత్రిక)**రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి శనివారం నాడు పలు విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్,కస్తూర్బా బాలికల విద్యాలయం (హాస్టల్), ప్రాథమిక ఉన్నంత పాఠశాల,ఏపీ మోడల్ స్కూల్,ఏపీ మోడల్ కాలేజ్తో పాటు పలు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు,చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఫుడ్ కమిషనర్ స్వయంగా వంటగదిలోకి వెళ్లి ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా కోడిగుడ్ల నాణ్యత,వంట పరిశుభ్రత,ఆహార నిల్వ విధానం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడిన విజయ ప్రతాప్ రెడ్డి, "మీకు ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందుతున్నదా? కోడిగుడ్లు,ఇతర పోషకాహారం సక్రమంగా ఇస్తున్నారా?"అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన స్పందనను నమోదు చేసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ప్రభుత్వం విద్యార్థులు,చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని,పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ ఆదేశించారు. పిల్లల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొంటూ,ఇటువంటి ఆకస్మిక తనిఖీలు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాల్లో నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# బ్యాంకు ఉద్యోగి ఉదారత్వం

### విద్యార్థులకు కిట్ల పంపిణీ




**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 4 :** ఏదైనా ప్రభుత్వ శాఖలో ఉద్యోగం వచ్చిందంటే చాలు. పార్టీ ఏమీ లేదా? అని అడిగేవారు ఉన్నారు. ఇలాంటివన్నీ పక్కన పెట్టి ఓ బ్యాంకు ఉద్యోగి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేసి అందరికీ ఆదర్శంగా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన తెలుగు శివలింగం కర్ణాటకలోని గ్రామీణ బ్యాంకులో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం వచ్చి చాలా కాలం అయినప్పటికీ సొంత గ్రామానికి ఏదో విధంగా ఉపయోగపడాలన్న ఆలోచన మదిలో తలచింది. అనుకున్నదే తడవుగా గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నారు. గ్రామంలోని మండల పరిషత్ మెయిన్ పాఠశాలతో పాటు, స్పెషల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టాపర్, నోట్ పుస్తకాలు, ఇలా పది రకాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. తమ తల్లిదండ్రులైన తెలుగు పెద్ద లింగన్న,మహాలక్ష్మి ల చేత విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయించారు. దాదాపు 15 వేల రూపాయల విలువచేసే కిట్లను 95 మంది విద్యార్థి విద్యార్థిలను పంపిణీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు కిట్లను పంపిణీ చేసిన శివలింగంతో పాటు కుటుంబ సభ్యులను విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి స్పెషల్, మెయిన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివ నాగిరెడ్డి, కిరణ్ అభినందించారు. పాఠశాలలో విద్యార్థులకు కిట్లను పంపిణీ చేసిన బ్యాంకు ఉద్యోగి శివలింగం ను కూడా పలువురు గ్రామస్తులు అభినందించారు.




## బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తాడు: బండి భగీరథ్ కేసులో హైకోర్టుకు పోలీసులు

బండి సాయి భగీరథ్కు బెయిల్ మంజూరు చేయవద్దని తెలంగాణ పోలీసులు హైకోర్టును కోరారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోక్సో కేసులో ఈ మేరకు పోలీసులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసులు తమ అఫిడవిట్లో ఆందోళన వ్యక్తం చేశారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. విజయవర్ధన్ జులై 3న దాఖలు చేసిన కౌంటర్లో పలు కీలక వివరాలను వెల్లడించారు. 17 ఏళ్ల బాలికతో పరిచయం పెంచుకున్న భగీరథ్, ఆమెను లోబర్చుకుని 2025 నుంచి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్లోని శ్రీరామ్ గార్డెన్స్, నానక్రామ్గూడలోని గోల్ఫ్ ఎడ్జ్ అపార్ట్మెంట్స్లో ఈ ఘటనలు జరిగినట్లు తెలిపారు. ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న భగీరథ్, తాను నిర్దోషినని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను ఈ కేసులో ఇరికించారని ఆరోపిస్తూ రెగ్యులర్ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ బెయిల్ పిటిషన్పై వాదనలు విన్న న్యాయస్థానం, తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది.

## అక్రమ అరెస్టులపై వైసీపీ న్యాయపోరాటం... మాజీ ఎమ్మెల్యే



**అవుకు జులై 4నందిపత్రిక** వైయస్సార్ పార్టీ క్యాడర్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వ నాయకులు చేస్తున్న అక్రమ అరెస్టు ల పై వైసీపీ న్యాపోరాటం చేస్తుందని మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారు. అవుకు పట్టణానికి చెందిన కాపు సామాజిక నాయకుడు,వైఎస్సార్సీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కునుకుంట్ల రామన్న అరెస్టు పై శనివారం ఆయన అవుకు లో కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కునుకుంట్ల రామన్న పై అక్రమ కేసులు బనాయించి పిడి యాక్ట్ అమలు చేసి కడప జైలుకు తరలించారని ఇది అక్రమమని అన్నారు.పాత కేసులను తెర పైకి తీసుకువచ్చి వైఎస్సార్సీపీ క్యాడర్ ను లక్ష్యంగా చేసుకొంటున్న కూటమి ప్రభుత్వంకు కేసుల మీద ఉన్న శ్రద్ధ సంక్షేమం,అభివృద్ధి పై లేదని అన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ తరుపున కునుకుంట్ల రామన్న కు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కార్యక్రమం లో వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఎల్ నినో ముప్పు.. ఆరుతడి ముద్దు

**- వరి సాగును తగ్గించుకోవాలి..**
**ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి**
**- వాతావరణ పరిస్థితులపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి**
**- నంద్యాల ఆర్ఏఆర్ఎస్ సదస్సులో ఆచార్య ఎన్.జి.రంగా వర్సిటీ ఉపకులపతి డా. పి.వి. సత్యనారాయణ**

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 4 ( నంది పత్రిక )** రానున్న జూలై, ఆగస్టు నెలల్లో ఎల్ నినో ప్రభావం అత్యధికంగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును తగ్గించి ఆరుతడి (మెట్ట) పంటల వైపు మొగ్గుచూపాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం నంద్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో అల్ప వర్షపాత మండలం, దక్షిణ మండలం ఆధ్వర్యంలో 'ఎల్ నినో పై అవగాహన మరియు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఆదర్శ రైతులు సమన్వయంతో పని చేయాలని వీసీ సూచించారు. ప్రతి వారం ఆయా ప్రాంతాల వాతావరణ పరిస్థితులను సమీక్షించుకుంటూ తగిన కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు వాతావరణ హెచ్చరికలు, సలహాలు అందించాలని ఆదేశించారు.

**ప్రత్యామ్నాయ విత్తనాలు సిద్ధం: డా. సుమతి** సదస్సుకు అధ్యక్షత వహించిన పరిశోధనా సంచాలకులు డా. వి. సుమతి మాట్లాడుతూ.. వర్షపాతం తక్కువగా నమోదయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను అమలు చేయాలన్నారు. ఎల్ నినోను ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను సిద్ధంగా ఉంచినట్లు ఆమె స్పష్టం చేశారు.అనంతరం హైదరాబాద్ క్రీడా ప్రధాన శాస్త్రవేత్త డా. ఏ.వి. ఎం .సుబ్బారావు మాట్లాడుతూ.. ఎల్ నినో చారిత్రక అంశాలు, 2026 సంవత్సరానికి సంబంధించిన వాతావరణ అంచనాలు, వ్యవసాయ వ్యూహాలను వివరించారు. తిరుపతి అర్.ఏ.అర్.ఎస్ ప్రధాన శాస్త్రవేత్త (అగ్రోనమీ) డా. టి ప్రతిమ మాట్లాడుతూ, దక్షిణ మండలానికి సంబంధించిన రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో ఎల్ నినో వల్ల జరిగే నష్టం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అల్ప వర్షపాత మండలం ప్రధాన శాస్త్రవేత్త డా. జి. నారాయణ స్వామి వర్షపాత వివరాలను, ప్రత్యామ్నాయ ప్రణాళికలను సదస్సు దృష్టికి తెచ్చారు. సదస్సులో చర్చించిన అంశాలను రైతులు తప్పక పాటించేలా కృషి చేయాలని నంద్యాల ఆర్.ఏ.అర్.ఎస్ సహ పరిశోధనా సంచాలకులు డా. వి.జయలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో విస్తరణ సంచాలకులు డా. జి. రామచంద్రరావు, తిరుపతి అర్.ఏ.అర్.ఎస్ ఏడీఆర్ డా. వి. చంద్రిక, వ్యవసాయ శాఖ 9 జిల్లాల (కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి) అధికారులు, వివిధ పరిశోధనా స్థానాల అధిపతులు, కృషి విజ్ఞాన కేంద్రాల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు మరియు ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# పేద పిల్లలకు పెట్టే అన్నంలో కక్కుర్తి పడవద్దు

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**
**విద్యార్థులకు మంచి చేసేందుకే మిడ్ డే మీల్స్ తనిఖీలు**
**విద్యార్థులందరూ మంచి చదువు చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలి**
**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి**



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 4 నంది పత్రిక** విద్యార్థులకు నాణ్యమైన భోజనశీ అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చింతా విజయ్ ప్రతాప్ రెడ్డి అన్నారు.. శనివారం ఆయన ఆళ్లగడ్డ పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి రోజు ఇస్తున్న మెనూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫుడ్ కమిషన్ చేస్తున్న తనిఖీ లతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. కొన్నిచోట్ల సమస్యలు ఉన్నాయని పరిష్కరించడం జరుగుతుందన్నారు. హాస్టల్లో ఉప్మా నాణ్యత లేదని విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. మెనూ మార్పుపై ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ కమిషన్ నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న తనిఖీలతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు మంచి జరగాలని మా ఉద్దేశమని అన్ని బాగుంటేనే వారు చదువు మీద దృష్టి సారిస్తారని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటారన్నారు. మెనూ ప్రకారం వడ్డిస్తే ఎలాంటి సమస్యలు ఒప్పందం కావన్నారు. పేద పిల్లలకు పెట్టే అన్నంలో కక్కుర్తి పడవద్దని తాము కోరుకుంటున్నామని పిల్లల కడుపులు కొట్టడం వల్ల ముందుకు వచ్చేది ఏం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 29వేల రేషన్ షాపులు, 55,6007 అంగన్వాడి కేంద్రాలు, ఐదువేల హాస్టల్లు, 33,000 మిడ్ డే మీల్స్ పాఠశాలలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చినంత వరకు తాము తనిఖీలు చేయడం జరుగుతుందని ప్రజల్లో చైతన్యం రావాలని తాము కోరుకుంటున్నామన్నారు . ఫుడ్ కమిషన్ నిజాయితీగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు తమ పిల్లలకు జరుగుతున్న అన్యాయంపై అధికారులను ప్రశ్నించే విధముగా వారిలో చైతన్యం రావాలని తాము కోరుకుంటున్నామన్నారు. సోషల్ మీడియా ద్వారా చైతన్యం తెచ్చేందుకు తమ ప్రయత్నిస్తున్నామన్నారు. మిడ్ డే మీల్స్ లో గాని, రేషన్ షాపుల్లో గాని, ప్రభుత్వ హాస్టల్స్ లో గాని జరుగుతున్న అవినీతిపై ఫుడ్ కమిషన్ వాట్సాప్ నెంబర్ 9490551117 నంబర్ కు వీడియో రూపంలో పంపితే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తప్పు చేసిన వారిని శిక్షించడం జరుగుతుందన్నారు. ఆహార భద్రత చట్టం కింద ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే ఉచిత ఆహారాలపై తమ పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మండల, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులను తాను కోరేది ఒకటేనని మీరు కూడా బాధ్యతగా తీసుకొని మీ పరిధిలో విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో

మిడ్డే మిల్ అసిస్టెంట్ డైరెక్టర్ చౌడేశ్వరి
కోఆర్డినేటర్ హజ్మతుల్లా
ఆల్టర్నేటివ్ స్కూల్స్ అధికారి ప్రసన్న కుమార్
జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకట రాముడు
జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జే రవిబాబు సివిల్ సప్లై డి యం. అశ్వర్థ నారాయణ నాయక్
లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ నాగరాజు
సివిల్ సప్లై డిటి ఆళ్లగడ్డ ప్రసాద్ రావు ఎంఈఓ శోభా వివేకవతి ఎంఈఓ 2. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా పోషకాహార దినోత్సవం




**నంద్యాల ప్రతినిధి. జూలై 04 . (నంది పత్రిక ):** నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పోషకాహార దినోత్సవం మరియు వన మహోత్సవం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోషకాహారం యొక్క ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం అవసరాన్ని తెలియజేస్తూ విద్యార్థులు స్కిట్లు, నృత్యాలు, ప్రసంగాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నెరవాటి రోహిత్, ప్రధానోపాధ్యాయులు మోమిన్ ఫరాయతుల్లా, ముఖ్య అతిథులైన డా. ధరణి కుమార్ (ప్రభుత్వ ఆసుపత్రి శిశువైద్య నిపుణులు) మరియు కిరణ్ కుమార్ (ఎఫ్ఎస్ఓ, నంద్యాల ) మాట్లాడుతూ, సమతుల్య పోషకాహారం, పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల విశేష భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.





# ఐకమత్యంతోనే హక్కుల సాధన సాధ్యం





**- జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పాటుపడుతున్న సంస్థ ఏపీయూడబ్ల్యూజే**
**- ఘనంగా నగర మహాసభ**
**- నగర అధ్యక్షులుగా నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శిగా గా మల్లికార్జున ఎన్నిక**

**కర్నూలు, నంది పత్రిక.జూలై 04:** ఐకమత్యంతోనే హక్కుల సాధన సాధ్యమని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ కొండప్ప, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, సీనియర్ జర్నలిస్టు శ్రీనాథ్ అన్నారు. శనివారం నగరంలోని సీ క్యాంప్ నందు ఉన్న ఏపీ ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఏపీయూడబ్ల్యూజే నగర మహాసభ జరిగింది. ఈ మహా సభకు జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్ట భద్రత, సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంస్థ ఏపీయూడబ్ల్యూజే అన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా.. జర్నలిస్టుల సమస్యమే మిన్నగా భావిస్తూ.. ముందుకు వెళు తున్నామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ లు ఉన్నాయని, కర్నూలు నగర కేంద్రంలో మాత్రం ఇంత వరకు ప్రెస్ క్లబ్ లేకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టులందరిని కలుపుకొని ప్రెస్ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు నిర్మించి ఇస్తామని కూటమి ప్రభుత్వం తమ మానిఫెస్టో లో పెట్టిందని, ఎన్నికల ముందు కాకుండా ఇప్పుడే అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 2026 – 2027 కు సంబంధించి ఏపీయూడబ్ల్యూజే సంఘం సభ్యత్వం మొదలు పెట్టబోతున్నామని, ప్రతి ఒక్కరు తమ సభ్యత్వం రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. అలాగే కొత్తగా సభ్యత్వం తీసుకోవాలని అనుకునే వారు కూడా తీసుకోవచ్చన్నారు. రెన్యువల్ చేయించుకోవాలనుకునే వారు రూ.150, కొత్తగా తీసుకునే వారు రూ.200 రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అందరూ సభ్యత్వం తీసుకొని జర్నలిస్టుల ఐక్యత చాటాలని కోరారు. అనంతరం నగర నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నగర నూతన కమిటీ:** ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షులుగా నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శిగా బీ మల్లికార్జున, కోశాధికారిగా శివ, ఉపాధ్యక్షులుగా రమేష్, ఆసిఫ్, ఎల్లగౌడ్, సహాయ కార్యదర్శులు గా రమేష్ రెడ్డి, రవిరాజ్, సూరికార్యవర్గ సభ్యులు గా మధు సుధన్ రాజ్, నాగేంద్ర, గజేంద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే నగర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులను శాలువా, మెమెంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఫీ, అంజి పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నేటి యువతకు ఆదర్శనీయుడు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్, జూలై , 4 నంది పత్రిక** దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నేటి యువతకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో శనివారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చిన్న వయస్సు నుండే దేశభక్తిని నింపుకుని దేశ స్వాతంత్రం కోసం, మన్యం ప్రజల హక్కుల కోసం బ్రిటిష్ వారిని ఎదిరించిన మహా వీరుడు అల్లూరి సీతారామరాజు అని, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగం, ధైర్యం, నాయకత్వం నేటి తరానికి స్పూర్తిదాయకమన్నారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడిచి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# సహకారంతో సేవల సవ్వడి -- కూటమి పాలనలో
# గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట..

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**విజయవాడ బ్యూరో చీఫ్ జులై 4 నంది పత్రిక** చింతలపాడులో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాంతో కలసి ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య -- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం..సహకార వారోత్సవాల సందర్భంగా జూన్ 29 నుండి జూలై 9, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాల కార్యక్రమంలో భాగంగా శనివారం చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పరిపాలనలో కేంద్రబిందువుగా తీసుకుని గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక



ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సహకార సంఘాలను కేవలం రైతుల ఆర్థికాభివృద్ధికే పరిమితం చేయకుండా, సామాజిక బాధ్యతలో భాగంగా ఆరోగ్య సేవలను కూడా ప్రజలకు చేరవేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు, మందులు ఒకే వేదికపై ఉచితంగా అందించడం కూటమి ప్రభుత్వ ప్రజాహిత పాలనకు నిదర్శనమని అన్నారు. కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ, సహకార వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తూ రైతులు, గ్రామీణ కుటుంబాల సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాదిగా భావించి ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నాయకులు, సహకార సంఘం చైర్మన్ బొందలపాటి రామలింగేశ్వర రావు, సహకార సంఘం ప్రతినిధులు, వైద్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూ.4.85 కోట్లతో భీమవరం అభివృద్ధికి మరో మైలురాయి





### నరసయ్య అగ్రహారం--ఆర్టీసీ డిపో సీసీ రోడ్డు, సెంట్రల్ డివైడర్ లైటింగ్ ప్రారంభం
### నరసయ్య అగ్రహారం వద్ద అల్లూరి సీతారామరాజు నూతన కాంస్య విగ్రహావిష్కరణ
### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 4, నంది పత్రిక** భీమవరం పట్టణ అభివృద్ధిలో మరో ముఖ్యమైన ఘట్టానికి శనివారం శ్రీకారం చుట్టారు. సుమారు రూ.4.85 కోట్ల వ్యయంతో భీమవరం నరసయ్య అగ్రహారం నుంచి ఆర్టీసీ డిపో వరకు నిర్మించిన అత్యాధునిక సీసీ రహదారితో పాటు, రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ డివైడర్ లైటింగ్‌ను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రిబ్బన్ కత్తిరించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం నరసయ్య అగ్రహారం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన అమరవీరుడు అల్లూరి సీతారామరాజు నూతన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పిఎసి పీఏసీ చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నరసయ్య అగ్రహారం--ఆర్టీసీ డిపో మార్గంలో నిర్మించిన నూతన సీసీ రహదారి స్థానిక ప్రజలకు, వ్యాపారులకు, వాహనదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దీర్ఘకాలికంగా మన్నికైన ఈ రహదారి వల్ల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తగ్గుముఖం పడతాయని తెలిపారు. రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ డివైడర్ లైటింగ్‌తో రాత్రివేళల్లో వాహనదారులకు మెరుగైన వెలుగు లభించుందని, రోడ్డు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు పట్టణ సుందరీకరణకు ఈ ప్రాజెక్టు విశేషంగా ఉపయోగపడుతుందని చెప్పారు. భీమవరం పట్టణాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్య వ్యవస్థ, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.



అనంతరం అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని, యువత ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఎఎంసి చైర్మన్ కలిదిండి సుజాత సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించగా, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శిలాఫలకాలన్ని ఆవిష్కరించారు. సీసీ రోడ్డును భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు కేంద్ర మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించారు. స్థానిక మహిళలు పుష్పవర్షం కురిపిస్తూ సంప్రదాయబద్ధంగా ఆహ్వానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంస్య విగ్రహదాత గాది రాజు సుబ్బరాజు, మాజీ టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, ప్రముఖ సంఘసంస్కర్త చెరుకువాడ రంగసాయి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి ఇంటినుండి ఒక్కరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం.

### మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.
### -రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ

స్థానిక జ్యూట్ మిల్లు సెంటరు వద్ద స్వయం సహాయక సంఘాలు సభ్యులుచే నిర్వహించబడుతున్న 'తృప్తి క్యాంటిన్'ను శనివారం రాష్ట్ర మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సందర్శించారు. క్యాంటీన్లో అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ విధానాలను పరిశీలించడంతో పాటు స్వయం సహాయక సంఘాలు సభ్యులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. తృప్తి క్యాంటీన్లో మంత్రి, జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే, జిల్లా జాయింటు కలెక్టరు అల్పాహారాన్ని స్వీకరించి, సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రతి ఇంటినుండి ఒక్కరిని పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ముఖ్యముగా మహిళలు మొదటిప్రాధాన్యత ఇస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ రోజు తృప్తి క్యాంటీన్లో అందరం కలిసి అల్పాహారం తీసుకున్నామని, చాలా చాలా రుచిగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో తొలి తృప్తి క్యాంటీన్ నెల్లూరు జిల్లాలో శ్రీకారం చుట్టామని, విజయవాడ, విశాఖపట్నం ఇప్పటికి 8 ప్రారంభించామని, త్వరలో మరో 8 ప్రారంభిస్తామని, దశలువారీగా రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళా సాధికారతకు, డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. మహిళా అభివృద్ధికి, ఆర్థికంగా బలపేతం కావాలని కూటమిప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి, అందుకు అనుగుణంగా ఎన్నో కార్యక్రమాలు డిజైన్ చేసి అమలు చేస్తున్నామని అన్నారు. అనుభవం ఉన్న స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జి) మహిళలు భాగస్వామ్యంతో కంటెయినర్లలో ఈ క్యాంటీన్లు నడుపబడతాయని అన్నారు. ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు దాదాపు రూ 12.30 లక్షలు నుండి రూ 14.50 లక్షలు వరకు ఖర్చవుతుందని, మెప్మా, రాంభీయా, ఏజెన్సీ ద్వారా సమకూరుస్తారని అన్నారు.

# సర్ పక్రయకు రాజకీయ పార్టీలే సహకరించాలి!

సర్ ప్రక్రియతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు కంగారు పడుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ఉన్న మద్దతుదారుల ఓట్లు పోతాయన్న భావనలో ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రావారిలో చాలామందికి తెలంగాణలో ఓటు ఉంది. దీనిపై వారు ఆందోళన చెందుతున్నారు. రెండు ఓట్లు ఉంటే తొలగించడం ఖాయం. అలాగే హైదరాబాద్,విజయవాడ లాంటి తదితర పట్టణాల్లో ఉన్నవారికి కూడా అటు సొంతూళ్లు, ఇక్కడా ఓట్లు ఉన్నాయి. వీటిని తొలగిస్తే ఎలా అన్న ఆందోళనలో ఉన్నారు. అన్నింటికి మించి పాతబస్తీ లోనే ఎక్కువ గందరగోళం కనిపిస్తోంది. ఇక్కడ తిష్టవేసిన రోహింగ్యాలతో పాటు, ఇతర దేశాల వారిని గుర్తించడం కొంచెం కష్టమే. ఇకపోతే అధికారులు రోజువారీ సమీక్ష చేస్తూ సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి పొరపాట్లు రాలేదు. నకిలీ ఓట్లను నిరోధించేందుకు పక్కాగా ఓ వ్యవస్థ అంటూ లేదు. ఆధార్, పాన్ కార్డులకు పర్మినెంట్ నంబర్ ఉంటోంది. కానీ ఓటుకు అలాంటిదేమీ లేదు. అలాంటి పక్కా వ్యవస్త ఉంటే తప్ప ఎన్నిసార్లు సర్ ప్రక్రియ చేపట్టినా నకిలీ ఓట్లు తొలగింపు అసాధ్యమే. ఇకపోతే ఇల్లుమారిన లేదా, చనిపోయిన వారి ఓట్లను ఎలా తొలగిస్తారన్నది కూడా ప్రశ్నే. ఇదిలావుంటే అన్ని రాజకీయ పార్టీలు సమావేశాలు పెట్టి తమ కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిపోకుండా చూడాలని జాగ్రత్తలు చెబుతున్నాయి. అందుకు బూత్‌లెవల్లో శిక్షణ కూడా ఇచ్చారు. ఓ వైపు ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే సమావేశాలు కొనసాగుతున్నాయి. దీనిని బట్టి రాజకీయ పార్టీల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. నకిలీ ఓట్లను తొలగించే విధానాన్ని కేంద్ర ఎన్నికల సంఘం సర్ ద్వారా గత కొన్నేళ్లుగా సంస్కరిస్తోంది. ఇది కొత్తగా బిజెపి ఏలుబడిలో తీసుకువచ్చిందేమీ కాదు. గతంలో యూపిఎ హయాంలోనూ సర్ ప్రక్రియ సాగింది. అయితే అప్పట్లో తూతమంత్రంగా సాగడంతో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. 'సర్' పక్రియ చట్టబద్ధమేనని, కానీ వాటి కోసం అవలంబించే పద్ధతుల్లో మార్పులు తెచ్చుకోవాలని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం అన్ని రాజకీయ పార్టీలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి హితవు చెప్పింది. ఓటు హక్కు ఒకటే యువత భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు ఉన్న ఏకైక ఆయుధమని నమ్ముతుంటాం. ఓటు ఉంటేనే నేతలు ఉంటారు. అధికారం ఉంటుంది. అందుకే ఓట్ల కోసం అభ్యర్థులు, పార్టీలు డబ్బులు విరజిమ్మడం ద్వారా అధికార పీఠం దక్కించుకునేందుకు నానా గడ్డీ కరుస్తుంటారు. ఇప్పుడు సర్ ప్రక్రియ ద్వారా తమవారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడడం ఇందులో భాగమే.ప్రజాస్వామ్యంలో ధనస్వామ్యం చొరబడిన తరవాత ప్రజాస్వామ్యం ఇప్పుడు వికటిస్తున్నది. ఈ పరిస్థితుల్లో 'ఓటు' దుర్వినియోగం అవుతోంది. డబ్బులు పెట్టి ఓట్లు కొనసడం అలవాటు చేసుకున్నారు. దొంగ ఓట్లతో జాతర నడిపిస్తున్నారు. స్థానికంగా లేని వారికి ఓటు హక్కు కల్పించడం, ఆ ఓటును ఎవరో వేసేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సర్' పేరుతో అసలుసిసలు ఓటర్లను జాబితాలోంచి తీసేస్తున్నారన్న ఆరోపణల మధ్య రాజకీయ పార్టీలు ఓట్లను దక్కించుకునేందుకు జాగ్రత్త పడుతున్నాయి. బీహార్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, తదితర రాష్ట్రాలకు సర్ ప్రక్రియ పూర్తయిన తరవాతనే ఎన్నికలు జరిగాయి. కొన్ని చోట్ల ప్రభుత్వాలు మారడంతో ఓట్లను తొలగిస్తున్నారన్న ప్రచారం చేపట్టారు. ఇంత ప్రక్షాళన జరిగినా కొన్ని చోట్ల అక్రమంగా తమ ఓట్లు తొలగించారన్న ఆవేదనలు వినిపిస్తూనే ఉన్నాయి. సాధారణ పౌరులెవరికీ 'సర్' పట్ల ఎలాంటి అసంతృప్తి లేదు. ఈ పక్రియలో ఓటు హక్కు కోల్పోయామని ఆందోళన చెందిన ఓటర్లు కూడా ఇప్పుడు ఒక్కక్కరూ ఆందోళన చెందుతున్నారు. ఏ వ్యవస్థలో అయినా లోపభూయిష్టమైన విధానాలకు చెక్ పెట్టాల్సిందే. ఓటు ఉన్నవారు నిర్భయమంగా ఉండాల్సిందే. ఎలాంటి ఆందోళనలు అవసరం లేదు. ఎన్నికల సంఘం కూడా అలాంటి వారిని ఎక్కడా తప్పు పట్టడం లేదు. జాబితాలో తొలగించడం లేదు. అవగాహన లేనివారు మాత్రమే ఆందోళనతో అయోమయంలో పడిపోతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ఎంతో విశ్వసనీయత కలిగి ఉండటం అవసరం. రెండు ఓట్లు, ఇక్కడ లేని వారి ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు తొలగించేందుకు ఇసికి రాజకీయ పార్టీలు సహకరిస్తే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. కానీ రాజకీయా పార్టీలు అలా చేయడం లేదు. రాజకీయ పార్టీల చర్యలు ఓటర్లలోనూ గందరగోళంలఅఓ పడేసేలా ఉంటోంది. ఓట్లు పోతాయంటూ చేస్తున్న హెచ్చరికలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు తమ ఓటు ఎక్కడ పోతుందో అన్న ఆందోళన చెందుతున్నారు. శాశ్వతంగా ఒకే ప్రాంతంలో నివసించే వారిఓట్ల జోలికి ఇసి వెళ్లడం లేదు. కొన్ని చోట్ల తాము వెళ్లినప్పుడు ఓటర్లు అక్కడ లేకపోవడం, తగిన కారణాలు చూపక పోవడంతో తొలగించడం జరుగుతోంది. ఇంటింటికీ వెళ్లి ధృవీకరణద్వారా జాబితాను జల్లెడ పడుతున్నారు. ఒకటి కన్నాఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదై, వారు మరో చోట నివసిస్తుంటే వారి ఓటు హక్కు ఆ ప్రాంతానికే మార్చుకోవాలి. ఎక్కడ శాశ్వత నివాసం ఉంటుందో అక్కడే ఓటును పొందాలి. అంతేగానీ పలుచోట్ల ఓటును కలిగి ఉండడం కూడా నేరం. ఇలాంటి విషయాలను రాజకీయా పార్టీలు ప్రచారం చేయడం లేదు. రాజకీయ ఎత్తుగడ కోసం ఓట్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నాయి. 'సర్' పూర్తిగా చట్టబద్ధమైన పారదర్శక పక్రియ అనడంలో సందేహమే లేదు. కేంద్ర ఎన్నికల సంఘం తరచు సమీక్షలు చేయడం ద్వారా ఓటర్ల గుర్తింపునకు వెసులు బాటుగా అవగాహన కల్పించడం, వారి ఓటుకు చోటు లభించేటట్లు చేయడం అత్యంతావశ్యకం. అవగాహనలోపం వల్ల అర్హులైన ఓటర్లు కూడా తమ 'ఓటుహక్కును దక్కించుకోవడం కోసం అజాగ్రత్తగా ఉండరాదు. రాజకీయ పార్టీలు గ్రామాల వారీగా జాబితాలు ముందుర వేసుకుంటే ఎవరు స్థానికులో ఎవరు కాదో తెలుస్తుంది. ఎవరు ఓటరో కాదో తెలుస్తుంది. చనిపోయిన వారు ఎవరో కూడా వారికి తెలుసు. ఇలాంటి విషయాల్లో ఆయా పార్టీలు నేరుగా ఎన్నికల సంఘానికి సహకరించి, అనర్హత కలిగిన ఓట్లను తొలగించాలి. అప్పుడే ఓటరు సమగ్ర జాబితా రూపొందగలదు.

# పాపికొండల యాత్ర మళ్లీ ప్రారంభం

### రాజమండ్రి, భద్రాచలం నుంచి యధావిధిగా యాత్ర

భద్రతా కారణాల దృష్ట్యా గత జూన్ చివరి వారంలో తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రపంచ ప్రసిద్ధ పాపికొండలు బోటింగ్ విహారయాత్రకు ఎట్టకేలకు అధికారులు మళ్లీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గోదావరి నది ఉధృతి తగ్గుముఖం పట్టడం, పర్యాటక బోట్ల ఫిట్‌నెస్ మరియు భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాత్రను అటు రాజమండ్రి పుష్కర ఘాట్ నుండి, ఇటు భద్రాచలం నుండి పర్యాటకుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చారు. ప్రకృతి ప్రేమికులకు, కుటుంబ సమేతంగా ఆహ్లాదకరమైన సమయాన్ని గడపాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశం. గోదావరి జలవిహారంలో పర్యాటకులకు ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలను వీక్షించే అద్భుతమైన అవకాశం లభిస్తుంది. ఈ టూర్ ప్యాకేజీలో భాగంగా గండిపోచమ్మ ఆలయం, సుందరమైన పాపికొండలు, మరియు ప్రశాంతమైన పేరంటాలపల్లి ఆశ్రమం వరకు బోటింగ్ ప్రయాణం సాగుతుంది. ప్రయాణీకుల భద్రతకు పెద్దపీట వేస్తూ లైఫ్ జాకెట్లు మరియు అనుభవజ్ఞులైన సిబ్బందిని బోట్లలో అందుబాటులో ఉంచారు. ఇక టికెట్ ధరల విషయానికి వస్తే? పెద్దలకు రూ. 1250, మరియు 5 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లలకు రూ. 1050 గా నిర్ణయించారు. చాలా కాలం తర్వాత బోటింగ్ పునఃప్రారంభం కావడంతో పర్యాటక రంగం మళ్లీ కళకళలాడనుంది.

# మౌలిక సదుపాయాల కల్పనకు 57 కోట్ల రూపాయలు మంజూరు

ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని నగరపాలక, పురపాలక సంఘాలలోని ప్రజలకు ప్రాధమిక మౌలిక సదుపాయాల కల్పనకు 57 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. స్థానిక ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశపు హాలులో శనివారం ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మేయర్ షేక్ నూర్జహాన్ జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పురపాలక సంఘాలలోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు పనిచేయాలన్నారు. ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో 15 నియోజకవర్గాలలోని 10 పురపాలక సంఘాలున్నాయన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, పాలకొల్లు, ఆకివీడు, నర్సాపురం, తిరువూరు మునిసిపాలిటీలు ఉన్నాయన్నారు. వీటిల్లో ప్రతీ ఇంటికి త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పార్కులు వంటి ప్రాధమిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నామని, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భవనాలు, లేఔట్ అనుమతుల మంజూరులో క్లిష్టతను తొలగించి త్వరితగతిన అనుమతులు మంజూరుకు పలు సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. పలు రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి అనుమతుల మంజూరును రాష్ట్ర ప్రభుత్వం మరింత సరళీకృతం చేసిందన్నారు. నగరపాలక సంస్థ, పట్టణాల పరిధిలో భవనాల నిర్మాణానికి, లేఔట్ లకు నిబంధనలను పరిశీలించి అనుమతులను త్వరితగతిన మంజూరు .